





# ఆదిలాబాద్
## మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

ఆదివారం 8-2-2026 | పేజీలు: 16


### గోవుల బతుకులు
# బజారులో

- గోవుల విక్రయానికి నెట్టేస్తున్న పరిస్థితులు
- దిక్కుతోచని పశుపాలకులు వ్యాపారుల చేతికి గోవులు
- గోరక్షణకు గండం గోశాలల్లో చోటు లేదు
- పోషణ కష్టంఢ విక్రయం తప్ప మార్గం లేకపోతోంది
- గోమాతల రక్షణ ప్రశ్నార్థకం
- గోశాలలు లేకఢ మేత లేకఢ గోవుల విక్రయానికి దారితీస్తున్న పరిస్థితులు
- దిక్కుతోచని స్థితిలో యజమానుల నిర్ణయాలు
- వ్యాపారుల చేతికి వెళ్తున్న గోవులు గోరక్షణపై పెరుగుతున్న ఆందోళన

5లో



### ప్రధాని మోడీ సారధ్యంలో
# నగరాల అభివృద్ధి

- మంచిర్యాల కార్పోరేషన్ లో కమలం జెండా ఎగరాలి
- తెలంగాణలో రానున్నది బిజెపి ప్రభుత్వమే
- మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర గంగాధరరావు ఫడ్నవిస్



7లో




# అత్యంత నిరుపేద కుటుంబాల ఆర్థికాభివృద్ధే లక్ష్యం

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 7, (ప్రజా జ్యోతి)**

కంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం నూతనంగా సమవే
గ్రామీణ ప్రాంతాల్లోని అత్యంత నిరుపేద కుటుంబాలను ఆర్థి కంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం నూతనంగా సమవే
షి అజీవిక యోజన పథకాన్ని ప్రవేశపెట్టనుందని సెర్ప్ సీఈఓ డి. దివ్య తెలిపారు. ఈ పథకం అమలుకు ఎంపికైన ఆదిలాబా
ద్, మహబూబాబాద్, జోగు లాంబ గద్వాల్, భద్రాద్రి కొత్త గూడెం జిల్లాల కలెక్టర్లతో శని వారం హైదరాబాద్ నుండి వీడి
యో కాన్ఫరెన్స్ నిర్వహించా రు. ఈ సందర్భంగా సెర్ప్ సీఈ ఓ మాట్లాడుతూ, తెలంగాణ ఇన్‌క్లూజివ్ లైవ్లీహుడ్ ప్రోగ్రామ్
సేవలను మరింత విస్తృతం చే స్తూ అత్యంత వెనుకబడిన ఎ స్సీ, ఎస్టీ, పీవీటీజీ ఇతర అణ గారిన వర్గాల కోసం ఈ పథకా
న్ని రూపొందించినట్లు తెలిపా రు. 36 నెలల కాలపరిమితితో అమలయ్యే ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపికైన కుటుంబాల
కు కన్సంప్షన్ సపోర్ట్ గ్రాంట్ ఉ త్పాదక ఆస్తుల పంపిణీ, జీవ నోపాధి శిక్షణ, ఆర్థిక అక్షరాస్య త, సామాజిక సాధికారతపై
ప్రత్యేక శిక్షణ అందించనున్న ట్లు వివరించారు.



# ఖానాపూర్ లో కాషాయ జెండా ఎగరడం కాయం

**ఖానాపూర్లో ఇంటింటి ప్రచారంలో ఎంపీ గోడం నగేష్ బిజెపి నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్**

**ఖానాపూర్ ఫిబ్రవరి 6( ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థులు 12 మంది గెలువడం ఖాయమని అదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గడం నగేష్ నిర్మల్ జిల్లా బిజెపి అధ్యక్షులు రాథోడ్ రితిష్ లు ఖానాపూర్ మున్సిపాలిటీలో శుక్రవారం ఎన్నికల్లో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఖానాపూర్ పట్టణంలోని విద్యానగర్ శ్రీరామ్ నగర్, అంబేద్కర్ నగర్, శాంతి నగర్ పద్మావతి నగర్ కాలనీలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ఖానాపూర్ పట్టణ అభివృద్ధికి బీజేపీ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. ఖానాపూర్ లో నిలిపివేసిన ఉపాధి హామీ పథకశీమల్బీ కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాబోయే కొద్ది రోజుల్లో జీ రాంజీ పథకం తీసుకువస్తామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో ఖానాపూర్ ను అభివృద్ధి పథంలో



నడిపిస్తామని, మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇంచార్జ్ వాకాడి పుల్లారావు యాదవ్, రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కీర్తి మనోజ్,మండల అధ్యక్షులు పుప్పాల ఉపేందర్, సర్పంచ్లు బక్కశెట్టి వెంకటరములు, పెట్టం చంద్రశేఖర్, చేగంటి మల్లేష్, నాయకులు పాల్గొన్నారు

# విశ్వకర్మ ఫౌండేషన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**మంచిర్యాల, 7, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** విశ్వబ్రాహ్మణ సమాజ సంక్షేమానికి విశ్వకర్మ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ అందిస్తున్న సేవలను సమాజం సద్వినియోగం చేసుకోవాలని విశ్వకర్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అల్లూరి రవీంద్ర చారి పిలుపునిచ్చారు. మంచిర్యాల పట్టణంలోని చున్నంబట్టి వాడ, 100 ఫీట్ల రోడ్డుపై ఉన్న లయన్స్ క్లబ్ భవనంలో శుక్రవారం రాత్రి విశ్వకర్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం, విశ్వబ్రాహ్మణుల వివాహ వేదిక సమావేశాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అల్లూరి రవీంద్ర చారి మాట్లాడారు. మంచిర్యాల పట్టణంలో తొలిసారిగా విశ్వకర్మ ఫౌండేషన్ ద్వారా విశ్వబ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం నిర్వహించడం గర్వకారణమని, కులవృత్తులు క్రమంగా కనుమరుగవుతున్నప్పటికీ, తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం శక్తిమేర చదివించడంతో వారు దేశంలో, విదేశాల్లో ఉన్నత స్థాయిలో స్థిరపడుతున్నారని తెలిపారు. అయితే వివాహ విషయంలో సరైన సంబంధాలు కుదుర్చుకోవడంలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సమస్యలకు పరిష్కారంగా విశ్వకర్మ ఫౌండేషన్ ద్వారా విశ్వబ్రాహ్మణ వివాహ వేదికను ఏర్పాటు చేసి, సరైన సంబంధాలను అందుబాటులోకి తీసుకొచ్చామని వివరించారు. గత నాలుగేళ్లుగా ఫౌండేషన్ ద్వారా సుమారు 6 లక్షల విశ్వబ్రాహ్మణ కుటుంబాలను పరిచయం చేయడం జరిగిందని, వాటిలో సుమారు 30



వేల కుటుంబాలు ఎలాంటి ఖర్చు లేకుండా, శారీరక శ్రమ లేకుండా, వాట్సాప్ గ్రూపుల ద్వారా తమ ఇంటి వద్ద నుంచే ప్రతిరోజూ వచ్చే సంబంధాలను పరిశీలించి, మంచి వివాహ బంధాలను కుదుర్చుకోవడంలో విజయం సాధించాయని వెల్లడించారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయి అధికారులు, ఉద్యోగస్తులు, వ్యాపారులు సహా ప్రతి విశ్వబ్రాహ్మణ కుటుంబాన్ని కలుపుకుంటూ మరింత పటిష్టంగా సేవా కార్యక్రమాలను విస్తరించనున్నట్లు అల్లూరి రవీంద్ర చారి తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్, కొత్తూరు రాజన్న, సద్దనపు రామచందర్, శ్రీరామోజు రమేష్ బాబు, మోదుంపురం వెంకటేశ్వర్, నాతంగారి సత్యనారాయణ, రంగు సత్యనారాయణ, మధుకర్, విశ్వకర్మ ఫౌండేషన్ సాఫ్ట్వేర్ డెవలపర్ రాఘవేందర్, మునుకునూరి చంద్రసేన, పాంచాల లక్ష్మణ చారి, విశ్వబ్రాహ్మణులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. 50 మంది వధూ వరులను వివరాలు సేకరించడం జరిగింది.

# ప్రశ్నించకపోతే బానిసలవుతాం.. పోరాడితేనే మనుషులవుతాం

**ఆసిఫాబాద్, టౌన్ ఫిబ్రవరి 7 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ మున్సిపల్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్లను అమల్లోకి తెస్తూ 2025 నవంబర్ 21న జారీ చేసిన నోటిఫికేషన్ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యుత్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, పేదలకు పనికి గ్యారంటీ ఇస్తున్న వీ+బీ=జు+గా చట్టాన్ని కొనసాగించాలని కోరారు. కార్మికుల హక్కులను హరించే విధానాలకు వ్యతిరేకంగా జాతీయ కార్మిక సంఘాలు, ఫెడరేషన్లు ఇచ్చిన పిలుపు మేరకు 2026 ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెలో మున్సిపల్ కార్మికులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



ప్రశ్నించకపోతే బానిసలవుతామని, పోరాడితేనే నిజమైన మనుషులమవుతామని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మాట్ల రాజు, ఆసిఫాబాద్ మున్సిపల్ యూనియన్ కార్యదర్శి తోట సమ్మయ్య, శంకర్, శ్రీను, రాజు, ప్రభాకర్, ఇస్తారి సాగర్, సంధ్య, లక్ష్మీ, పెంటు బాయ్తో పాటు పలువురు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.



# పార్టీ నిర్ణయం!ప్రజల నమ్మకం మధ్య నలిగిన యువ నాయకుడి కల

**ప్రజల గుండెల్లో నిలిచిన పేరు**

**మలుపు తిరిగిన దుర్గం ప్రశాంత్ రాజకీయ ప్రయాణం**

**గెలుపు కోసం కాదుడ విశ్వాసం కోసం పోరాటం చివరికి మిగిలిన మౌనం**

**ప్రజల మద్దతు ఉన్నా పార్టీ నిర్ణయం ముందు ఓడిన ఆశ**

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి):** ప్రజల గుండెల్లో చోటు సంపాదించుకున్న ఓ యువ నాయకుడి కలలు, పార్టీ కార్యాలయాల్లో తీసుకున్న ఒక్క నిర్ణయంతో చిద్రమయ్యాయి. వాంకిడి మండలంలో నెలలు, సంవత్సరాల పాటు ప్రజల మధ్యే ఉంటూ వారి కష్టాలను తన కష్టాలుగా మలచుకున్న దుర్గం ప్రశాంత్ ఆశలు, కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయంతోనే ఓటమి రూపంలో కళ్ల ముందే కూలిపోయాయి. ప్రజల్లో బలమైన మద్దతు ఉన్నప్పటికీ, పార్టీ గుర్తు దక్కకపోవడంతో ఆయన రాజకీయ ప్రయాణం ఒక్కసారిగా మలుపు తిరిగింది.గెలుపు కోసం కాదు..తనపై ప్రజలు పెట్టుకున్న విశ్వాసాన్ని కాపాడుకోవాలనే తపనతో బరిలో నిలిచిన ప్రశాంత్కు, చివరికి మిగిలింది బాధ, ప్రతి ఇంటి దుఃఖంలో పంచుకున్న చేతులు, ప్రతి సమస్య వద్ద నిలిచిన అడుగులు అయినా సరే పార్టీ రాజకీయ లెక్కల్లో చోటు దక్కలేదు. వాంకిడి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో దుర్గం ప్రశాంత్ పేరు ప్రజల నోట నానినా, పార్టీ నిర్ణయం మాత్రం ఆయనను పక్కన పెట్టింది. ఆ నిర్ణయమే నేడు ఓటమిగా మారి, ఒక యువ నాయకుడి కళ్లలో ప్రశ్నల్ని, మనసులో మౌనాన్ని మిగిల్చిందని ఆయన భావోద్వేగాలతో కూడిన ఆరోపణ కన్నీళ్లే తెప్పిస్తాయి. వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయం తనను తీవ్రంగా నిరాశపరిచిందని మండల యువ నాయకుడు దుర్గం ప్రశాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. వాంకిడి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి పార్టీ తరపున తనను బలపరిచి ఉంటే గెలుపు ఖాయం అయ్యేదని ఆయన ధీమా వ్యక్తం చేశారు.స్థానికంగా ప్రజల్లో బలమైన పట్టు, నిరంతర సేవా కార్యక్రమాలు ఉన్నప్పటికీ పార్టీ అధిష్ఠానం తనను పక్కనబెట్టి మరో అభ్యర్థికి అవకాశం కల్పించడం బాధాకరమని అన్నారు. ఆ అభ్యర్థి ఓటమితో పార్టీ తీసుకున్న నిర్ణయం ఎంత తప్పో స్పష్టంగా బయటపడిందని వ్యాఖ్యానించారు. ఈ నిర్ణయం వల్ల పార్టీ పరువు కూడా ప్రజల ముందు దెబ్బతిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇండిపెండెంట్గా పోటీ చేసినప్పటికీ తాను రెండో స్థానంలో నిలవడం ప్రజల్లో తనకున్న నమ్మకానికి నిదర్శనమని ప్రశాంత్ పేర్కొన్నారు. పార్టీ మద్దతు లేకపోయినా, ప్రజల మద్దతుతో గణనీయమైన ఓట్లు రావడం తన రాజకీయ స్థితిని వెల్లడిస్తోందని అన్నారు. అయితే, కొంతమంది శక్తులు ఉద్దేశపూర్వకంగా తనకు వ్యతిరేకంగా పనిచేశాయని, దాని వల్లే గెలుపు దూరమైందని ఆరోపించారు. తన ఓటమికి వెనుక బలమైన కారణాలు ఉన్నాయని, అవన్నీ కాలమే వెల్లడిస్తుందని పేర్కొన్న ప్రశాంత్, ఇది తన రాజకీయ ప్రయాణానికి తాత్కాలిక విరామం మాత్రమేనని స్పష్టం చేశారు. భవిష్యత్తులో జరిగే మరో ఎన్నికల్లో మరింత బలంగా పోటీ చేసి గెలిచి ప్రజల మన్ననలు పొందుతానని ధీమా వ్యక్తం చేశారు. అప్పటివరకు పదవులు లేకపోయినా ప్రజలతోనే ఉంటానని, వారి కష్టనష్టాలను దగ్గరుండి పరిశీలిస్తూ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రజాసేవే తన రాజకీయ లక్ష్యమని, ప్రజల విశ్వాసమే తనకు అసలైన బలం అని దుర్గం ప్రశాంత్ ప్రజాజ్యోతి పత్రికతో భావోద్వేగాన్ని తన రాజకీయ పరిణామాలను పంచుకున్నారు.

# బీసీల ద్రోహి మాధవరెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలి

మంచిర్యాల, 7, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ): బీసీలకు న్యాయం చేయాలంటూ బహిరంగంగా మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ, అదే సమయంలో బీసీల హక్కులను కాలరాసిన వ్యక్తిని కాపాడుతూ ప్రచారం చేయడం తీవ్ర ద్రోహమని మంచిర్యాల జిల్లా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి మండిపడింది. బీసీల ద్రోహి మాధవరెడ్డిని బీఆర్ఎస్ పార్టీ నుండి వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మంచిర్యాల పట్టణంలోని ఐబీ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ,కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు జీవో విడుదల చేయగా, అగ్రకులానికి చెందిన మాధవరెడ్డి 50 శాతం సీలింగ్‌ను దాటుతున్నాయని హైకోర్టును ఆశ్రయించి, ఆ జీవోను కొట్టివేయించాడని ఆరోపించారు. దీంతో బీసీల ఆశలు మరోసారి అడియాసలయ్యాయని, బీసీల పోరాటం మళ్లీ మొదటికి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వ్యక్తికే బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ టికెట్ ఇచ్చి, బీఫామ్ అందజేసి, గెలిపించాలంటూ ప్రచారం చేయడం విడ్డూరం కాదా? అని ప్రశ్నించారు. ఒకవైపు బీఆర్ఎస్ పార్టీ 42 శాతం రిజర్వేషన్లకు మద్దతు అంటూ ప్రకటనలు చేస్తూనే, మరోవైపు బీసీలకు అన్యాయం చేసిన వ్యక్తిని పార్టీలో



పెట్టుకొని ప్రచారం చేయడం బీఆర్ఎస్ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. బీసీల నోటికాడి ముద్దను లాక్కున్న వ్యక్తిని అక్కున చేర్చుకోవడమే కాకుండా, పెంచి పోషించడం ద్వారా టీఆర్ఎస్ (బీఆర్ఎస్) బీసీల పట్ల ఉన్న నిజమైన వైఖరి తేటతెల్లమైందని వారు ఆరోపించారు. ఇలాంటి రాజకీయాలను బీసీ సమాజం గమనించాలని, మోసపోవద్దని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ తన వైఖరిని మార్చుకొని మాధవరెడ్డిని పార్టీ నుంచి తొలగించాలని, లేకపోతే బీసీ సమాజం తగిన సమయంలో బీఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, శాఖ పురి భీమ్సేన్, చంద్రగిరి చంద్రమౌళి, వేముల అశోక్, అంకం సతీష్, రాజు, సుధాకర్, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ సవరణకు మళ్లీ ఉద్యమం...మార్చి 30న న్యూఢిల్లీలో భారీ ధర్నా

**మళ్లీ కోల్ రంగ పింఛనుదారుల పోరాటము**

మంచిర్యాల, 7, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ): కోల్ రంగానికి చెందిన పింఛనుదారుల పింఛన్ సవరణ డిమాండ్‌పై కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఉద్యమాన్ని మళ్లీ ఉధృతం చేయాలని అఖిల భారత కోల్ ఎగ్జిక్యూటివ్‌ల సంఘం, అఖిల భారత కోల్ పింఛనుదారుల సంఘం సంయుక్తంగా నిర్ణయించాయి. ఈ ఉద్యమంలో భాగంగా మార్చి 30, 2026న న్యూఢిల్లీలో భారీ ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించాయి. ఈ మేరకు ఫిబ్రవరి 5, 2026న ఆన్‌లైన్ సమావేశం ద్వారా నిర్వహించిన సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 70 మంది ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

**ఇక ఆగేది లేదు పోరాటమే మార్గం.....**

ఈ సమావేశానికి అఖిల భారత కోల్ ఎగ్జిక్యూటివ్‌ల సంఘం ఉపాధ్యక్షులు డా. బీకే శ్రీవాస్తవ్ అధ్యక్షత వహించారు. 2025 సెప్టెంబర్ 15న కోల్‌కతాలో నిర్వహించిన ధర్నా అనంతరం కూడా కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. ఇక వేచి చూసే పరిస్థితి లేదని, ఉద్యమాన్ని తిరిగి ప్రారంభించాల్సిన సమయం ఆసన్నమైందని స్పష్టం చేశారు.

**పింఛన్ సవరణే ప్రధాన డిమాండ్....**

అఖిల భారత కోల్ పింఛనుదారుల సంఘం కన్వీనర్ పీకే సింగ్ రాథోర్ మాట్లాడుతూ,

పింఛన్ సవరణే తమ ఏకైక, ప్రధాన డిమాండ్ అని స్పష్టంగా తెలిపారు. కోల్ గనుల పింఛన్ నిధుల సంరక్షణ బాధ్యత వహిస్తున్న సంస్థ తన బాధ్యతను పూర్తిగా విస్మరించిందని తీవ్రంగా విమర్శించారు. పింఛన్ పెంచలేని పరిస్థితిలో కనీసం పింఛన్ నిధుల మొత్తాన్ని పింఛనుదారులకు తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. పింఛన్ నిధుల చట్ట సవరణ ముసాయిదాపై తమ సూచనలు ఇచ్చినా, ఇప్పటివరకు పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

**మార్చి 30న న్యూఢిల్లీలో తుది ధర్నా....**




ఉద్యమ రూపురేఖలపై విస్తృత చర్చ అనంతరం, మొదట వివిధ ప్రాంతాల్లో ధర్నాలు నిర్వహించాలన్న ప్రతిపాదన వచ్చినప్పటికీ, చివరికి మార్చి 30, 2026న న్యూఢిల్లీలోనే భారీ ధర్నా నిర్వహించాలనే తుది నిర్ణయం తీసుకున్నారు. అవసరమైతే తదుపరి దశలో ఇతర ప్రాంతాల్లో కూడా ఉద్యమాన్ని విస్తరించనున్నట్లు తెలిపారు.

ఈ సమ్మెకు దేశవ్యాప్తంగా సంపూర్ణ మద్దతు లభించింది .ఈ సమావేశంలో తెలంగాణ, ఒడిశా, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. పింఛన్ సవరణ వల్ల ప్రస్తుత ఉద్యోగులు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులందరికీ లాభం చేకూరుతుందని, కుటుంబ సభ్యులతో కలిసి ఉద్యమంలో పాల్గొనాలని నాయకత్వం పిలుపునిచ్చింది.

**తెలంగాణ నుంచి భారీగా పాల్గొంటాం.....**

తెలంగాణ నుంచి భారీగా పాల్గొంటామని ఈ సమావేశంలో పాల్గొన్న సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు దండం రాజు రాంచందర్ రావు, ప్రధాన కార్యదర్శి ఆళ వందార్ వేణు మాధవ్ లీ ప్రకటించారు . ఇందులో వారు మాట్లాడుతూ, పింఛన్ సవరణ కోసం మంత్రులు, పార్లమెంటు సభ్యులను నిరంతరం సంప్రదిస్తూ తీవ్రంగా కృషి చేస్తున్నామని తెలిపారు. మార్చి 30న జరిగే ధర్నాకు తెలంగాణ నుంచి అధిక సంఖ్యలో ప్రతినిధులు పాల్గొంటారని స్పష్టం చేశారు. సమావేశం చివర్లో ఆర్.ఏ. మంజునాథ్ ప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేస్తూ సమావేశాన్ని ముగించారుఈ ఈ గూగుల్ సమావేశం లో సింగరేణి నుంచి డి.రామచందర్ రావు, ఏ.వేణు మాధవ్ పాల్గొన్నారు.



# ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ ముమ్మర ప్రచారం

ఆసిఫాబాద్, టౌన్ ఫిబ్రవరి 7 ప్రజా జ్యోతి: మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని ముమ్మరం చేసింది. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు చునర్కర్ రాజు, రాపర్తి కార్తీక్, హుమా జవారియాలను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. శనివారం సందీప్ నగర్, బజార్వాడి కాలనీలతో పాటు 10, 11, 18వ వార్డుల్లో అభ్యర్థులతో కలిసి శ్యామ్ నాయక్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఆసిఫాబాద్ పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పని చేస్తోందని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకులుగా రాజు, కార్తీక్, హుమా జవారియా ఉన్నారని, వారిని గెలిపించి చేతి గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని శ్యామ్ నాయక్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాజుల జక్కయ్య, కాంగ్రెస్ నాయకులు దీపక్ ముండే, చాప్లే సురేష్, తాజ్ భాయ్, షకీల్, అఖిల్, అబ్బూ తదితరులు పాల్గొన్నారు.

# ౦౯వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తా: కాంగ్రెస్ అభ్యర్థి డా. రూప్నార్ రమేష్

ఆసిఫాబాద్,టౌన్ ఫిబ్రవరి 7 ప్రజా జ్యోతి: సిఫాబాద్ మున్సిపాలిటీలోని 09వ వార్డు ఓటర్లు ఆశీర్వదించి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే, వార్డును అన్ని విధాల అభివృద్ధి చేస్తానని 09వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా. రూప్నార్ రమేష్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆయన వార్డులోని పలు కాలనీల్లో కాలనీ వాసులతో కలిసి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి అజ్మీరా శ్యామ్ నాయక్, డీసీసీ అధ్యక్షురాలు సుగుణ గార్ల ఆశీర్వాదాలతో వార్డులోని ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. వార్డు అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. కాలనీల సమగ్ర అభివృద్ధి కోసం ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. ఎన్నికల సమయంలోనే కాకుండా ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా సేవలందిస్తానని హామీ ఇచ్చారు. ఈ నెల 11న నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని డా. రూప్నార్ రమేష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



## కార్మిక హిత సంస్కరణలకు మద్దతుడ రాజకీయ సమ్మెలకు వ్యతిరేకం: బీఎంఎస్

ఫిబ్రవరి 12, 2026 సమ్మెలో పాల్గొనబోమని స్పష్టం చేసిన సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్



**మంచిర్యాల, 7, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) ఫిబ్రవరి 12, 2026న జరగనున్న సార్వత్రిక సమ్మెకు మద్దతు ఇవ్వబోమని, అలాగే ఆ సమ్మెలో పాల్గొనబోమని శనివారం స్పష్టంగా ప్రకటించింది. రాజకీయ ఉద్దేశ్యాలతో కొన్ని కేంద్ర కార్మిక సంఘాలు మరియు సంయుక్త కిసాన్ మోర్చా ఈ సమ్మెకు పిలుపునివ్వడంతో, బీఎంఎస్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఒడిశా రాష్ట్రం పూరీలో నిర్వహించిన బీఎంఎస్ 21వ త్రైవార్షిక మహాసభ సందర్భంగా ఈ విషయం వెల్లడైంది. ఈ సమావేశంలో ఏబీకేఎంఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ప్రధాన కార్యదర్శి యాతపతి సారంగపాణి, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ టి.ఎస్. పవన్ కుమార్, రామగుండం1 ఏరియా కార్యదర్శి సాయి వేణి సతీష్, ఇల్లందు ఏరియా కార్యదర్శి లీలా కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఎంఎస్ నాయకులు మాట్లాడుతూ, నాలుగు కార్మిక కోడ్‌లను బీఎంఎస్ సూత్రప్రాయంగా స్వాగతిస్తున్నదని తెలిపారు. ముఖ్యంగా వేతన కోడ్, సామాజిక భద్రతా కోడ్‌లు కార్మికుల హితాన్ని దృష్టిలో ఉంచుకొని రూపొందించిన చారిత్రాత్మక సంస్కరణలుగా పేర్కొన్నారు. మిగిలిన రెండు కోడ్‌లలోని కొన్ని నిబంధనలపై మాత్రమే అభ్యంతరాలు ఉన్నాయని స్పష్టం చేశారు. ఈ అంశాలపై నవంబర్ 13 , 21 తేదీల్లో కేంద్ర కార్మిక మంత్రి కిషన్ రెడ్డి తో జరిగిన సమావేశాల్లో బీఎంఎస్ తన అభిప్రాయాలను వెల్లడించిందని, వాటిని పరిష్కరిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం జారీ చేసిన కార్మిక నియమావళి నోటిఫికేషన్‌లను బీఎంఎస్ స్వాగతిస్తున్నదని అన్నారు. కార్మికుల సంక్షేమానికి అనుకూలమైన విధానాలకు మద్దతు ఇస్తూనే, రాజకీయ ప్రేరేపిత ఆందోళనలకు దూరంగా ఉండాలనే తన స్పష్టమైన వైఖరితో, ఫిబ్రవరి 12, 2026న జరగనున్న ఏ సమ్మెలోనూ బీఎంఎస్ పాల్గొనదని మరోసారి స్పష్టం చేసింది.

## ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలి
సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక (జాక్ )



**మంచిర్యాల, 7, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక (జాక్ ) ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఏరియా ఖైరిగుడా ఓపెన్ కాస్ట్‌లో గేట్ మీటింగ్ ను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మికులను ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ, కార్పొరేట్లకు అనుకూలంగా, కాంట్రాక్టీకరణను ప్రోత్సహిస్తూ కార్మికులకు ఉద్యోగ భద్రత, వేతన భద్రత లేకుండా చేసే విధంగా నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం పూనుకుందని తీవ్రంగా విమర్శించారు. ప్రైవేటీకరణకు అడ్డుగా కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను మార్చడమే ప్రభుత్వ ధ్యేయంగా మారిందన్నారు. ఇప్పటికే దేశంలోని నవరత్న, మినీ రత్న, మహారత్న ప్రభుత్వ రంగ సంస్థలను ఆదానీ, అంబానీ, జిందాల్ వంటి కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు బొగ్గు పరిశ్రమను ప్రైవేటీకరించడంతో పాటు సింగరేణి సంస్థను కూడా నిర్వీర్యం చేసే కుట్రలకు పాల్పడుతోందని ఆరోపించారు. సింగరేణి సంస్థ ఎక్స్‌ప్లోరేషన్ ద్వారా గుర్తించిన బొగ్గు నిల్వలను కార్పొరేట్లకు అప్పగించాలనే విధానాల్లో ఈ లేబర్ కోడ్‌లు భాగమని తెలిపారు. కావున కార్మిక హక్కుల రక్షణ, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం ఫిబ్రవరి 12, 2026న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో గని కార్మిక వర్గం అంతా ఐక్యంగా పాల్గొనాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ గేట్ మీటింగ్‌లో హెచ్ఎంఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ పి. రాజబాబు, శివారెడ్డి, భోగె రవీందర్, టీఎన్‌టీయూసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ టీ. మనీ రామ్ సింగ్, జి. దుర్గయ్య, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు ఎండి. చాంద్ పాషా, బండారి తిరుపతి (ఐఎఫ్‌టీయూ జిల్లా కన్వీనర్), అంబాల మహేందర్, సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ఎన్నాం శంకర్ (బెల్లంపల్లి ఏరియా బాధ్యులు), నీరటి రాజన్న (టీఎస్‌యూఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్), ఏఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు ఏం. పోషమల్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో జెల్లీ సతీష్ దూకుడు

**నస్పూర్ ఫిబ్రవరి 07(ప్రజాజ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కు ఫిబ్రవరి 11న జరిగే ఎన్నికల్లో 4వ డివిజన్ నుంచి ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ (సింహం గుర్తు) అభ్యర్థిగా జెల్లీ సతీష్ ఎన్నికల బరిలో నిలవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.ఇప్పటికే ప్రజల నుంచి విశేష స్పందన పొందుతున్న సతీష్‌కు మరింత బలం చేకూర్చేలా మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేడు ప్రచారానికి రానున్నట్లు పార్టీ వర్గాలు ప్రకటించాయి.ప్రజల పక్షాన నిలబడి సేవ చేయడమే తన రాజకీయ బాధ్యత అని ఎప్పుడూ తెలిపే కల్వకుంట్ల కవిత,జెల్లీ సతీష్‌కు మద్దతు తెలపడం 4వ డివిజన్ రాజకీయ సమీకరణాలను పూర్తిగా మార్చేస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.నేడు మధ్యాహ్నం 12 గంటల సమయంలో 4వ డివిజన్ పరిధిలో ఆమె విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు సమాచారం.ఈప్రచారంతో జెల్లీ సతీష్ గెలుపు మరింత ఖాయమవుతోందన్న భావన ప్రజల్లో బలపడుతోంది.ఎన్నికల ప్రచారం గడప గడపకు చేరువ అవుతున్న తరుణంలో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మద్దతు తెలుపుతున్నారని,కచ్చితంగా ఓటు వేసి గెలిపిస్తామని హామీ ఇస్తున్నారని సతీష్ తెలిపారు.ప్రజల నమ్మకమే తన అసలైన బలం అని ఆయన స్పష్టం చేశారు.అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని,4వ డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతానని జెల్లీ సతీష్ హామీ ఇచ్చారు.ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సింహం గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను ఆయన పిలుపునిచ్చారు.




## బలమైన లక్ష్యం ఉంటే విజయం సులభం
## మన జీవితాలకు మనమే శిల్పులం

**మంచిర్యాల, 7, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** బలమైన లక్ష్యం ఉంటే విజయం సులభం అని బలమైన లక్ష సాధన, కృషి, పట్టుదలతో జీవితంలో అనుకున్న విజయాలు సులభంగా సాధించవచ్చని పి.ఎం శ్రీ స్కూల్స్ మోటివేషన్ స్పీకర్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత, సైకాలజిస్ట్, పర్యావరణ వేత్త గుండేటి యోగేశ్వర్ తెలిపారు. చెన్నూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన విద్యార్థుల అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని "వ్యక్తిత్వ వికాసం మరియు ఉత్తమ ఫలితాల సాధన" అనే ప్రత్యేక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులను ప్రేరేపించారు. సానుకూల దృక్పథానికి తోడ్పడే సూచనలతో విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపారు. బీద కుటుంబాల నుంచి మొదలుపెట్టి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని ఉన్నత స్థాయికి చేరిన మహానుభావులను స్ఫూర్తిగా తీసుకోవాలని, ఆశయంతో, పట్టుదలతో, ఆత్మవిశ్వాసంతో చదివి విజయం సాధించవచ్చని, మన జీవితాలను మనమే చెక్కి అద్భుతమైన శిల్పాలుగా మలచుకోవచ్చని అన్నారు. ఇంకా, మెడిటేషన్ ద్వారా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవచ్చని, పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపే అవకాశం మన చేతిలోనే ఉందని విద్యార్థులను ప్రేరేపించారు. సదస్సులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పుస్తకాలు, బహుమతులను అందజేశారు. విద్యార్థులలో స్ఫూర్తి నింపి విజయం వైపు ప్రేరణ కలిగించిన గుండేటి యోగేశ్వర్ ను పాఠశాల హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ముఖ్యంగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు అర్జనపల్లి సత్యయ్య ఆయన సేవలను కొనియాడారు. ఉపాధ్యాయులు ఫణి రాజ, స్వర్ణప్రియ, పద్మప్రియ, వాణి శ్రీ, నిర్మల, ఆంజనేయులు, భరత్ కుమార్, ప్రశాంత్, శృతి, రజిత, సాయి కృష్ణ, రాజమొగిలి, హమ్మువాజ్, సమ్మగౌడ్, ప్రీతీ, వంశీ, సాయి కుమార్. పి విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ని జయప్రదం చేద్దాం. .

**తాండూర్ ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి):** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం రోజున తాండూరు ఐబి మండల కేంద్రంలో జ.×.ు.ఖ ఆధ్వర్యం లో కరపత్రాలను విడుదల చేయడం జరిగింది.కార్మికులకు మరణ శాసనంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ల రద్దుకై పోరాడుదామని పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాపాడుకుందామని అందుకోసం ప్రతి ఒక్కరూ ఈ సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కోరడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలోదాగం రాజారాం మంచిర్యాల్ జిల్లా సహాయ కార్యదర్శి నాయకులు కె లీలారాణి, రెడ్డి మల్లక్క జి హనుమక్క రైసాయు సరిత, వేల్పుల శంకర్, బొల్లం రాజేశం, దుర్గం నాన్నయ్య మరియు కార్మికులు పాల్గొన్నారు. .



# గోవుల బతుకులు బజారులో

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి):** జిల్లాలో రాష్ట్రంలో గోశాలల కొరత, మేత ధరల పెరుగుదల, ప్రభుత్వ సహకారం అందకపోవడం గోమాతల రక్షణను సంక్షోభంలోకి నెట్టుతోంది. గోవులను పోషించలేని పరిస్థితుల్లో పలువురు యజమానులు వాటిని విక్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలుస్తోంది. గోశాలల్లో చోటు లేకపోవడం, ప్రత్యామ్నాయ మార్గాలు కనిపించకపోవడంతో కొందరు యజమానులు దిక్కుతోచని స్థితిలో గోవులను కోసి వ్యాపారం చేసే వారికి అమ్మేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పెరిగిన మేత ఖర్చులుడ తగ్గిన ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, పశుపోషణపై ఆధారపడి జీవించే కుటుంబాలు ఇటీవలి కాలంలో తీవ్ర ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. మేత ధరలు గణనీయంగా పెరగడం, పశువైద్య ఖర్చులు అధికమవడం వల్ల గోవులను పోషించడం భారంగా మారిందని పశుపాలకులు చెబుతున్నారు. పంటలు సరిగా రాకపోవడం, ఉపాధి అవకాశాలు తగ్గడం కూడా ఈ పరిస్థితికి కారణంగా మారుతున్నట్లు పేర్కొంటున్నారు. గోశాలల్లో స్థలం లేదు గోవులను గోశాలల్లో చేర్పించేందుకు ప్రయత్నించినా, చాలా చోట్ల స్థలం లేదని తిరస్కరిస్తున్నారని యజమానులు వాపోతున్నారు. కొన్ని గోశాలలు ఇప్పటికే సామర్థ్యానికి మించి గోవులతో నిండిపోయి ఉండటంతో కొత్తగా స్వీకరించే పరిస్థితి లేదని నిర్వాహకులు చెబుతున్నట్లు సమాచారం. దీంతో గోవులను ఎక్కడ ఉంచాలో తెలియక యజమానులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారు.

**ఇష్టం కాదుడ పరిస్థితుల ఒత్తిడి**

పశువులను విక్రయించాల్సి వస్తోందన్న విషయంపై యజమానులు స్పష్టంగా చెబుతున్నది ఒక్కటే ఇది తమ ఇష్టంతో తీసుకున్న నిర్ణయం కాదని. గోవులను వదిలేస్తే రోడ్లపైకి వచ్చి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని, పోషించేందుకు వనరులు లేక చివరకు విక్రయమే మార్గంగా మిగిలిందని వారు వివరిస్తున్నారు. ఈ పరిస్థితి తమను కూడా బాధిస్తోందని పలువురు పశుపాలకులు చెబుతున్నారు. గోరక్షణ వ్యవస్థపై ప్రశ్నలు గోశాలలు సరిపడా లేకపోవడం, ఉన్న గోశాలల్లో మేత, నీరు, వైద్య సదుపాయాల కొరత వల్ల గోరక్షణ వ్యవస్థ ప్రభావితమవుతోందని గోరక్షణ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. గోవులు వ్యాపారుల చేతికి వెళ్లిపోతున్నాయన్న ఆరోపణలు తీవ్రమవుతున్న నేపథ్యంలో, అక్రమ రవాణా, అనధికార విక్రయాలపై పర్యవేక్షణ పెంచాలని వారు కోరుతున్నారు. అధికారుల సమీక్ష హామీ ఈ అంశంపై సంబంధిత శాఖల అధికారులు స్పందిస్తూ, గోశాలల సామర్థ్యం, మేత సరఫరా, ప్రభుత్వ పథకాల అమలుపై సమగ్ర సమీక్ష చేపడతామని తెలిపారు. గోవుల అక్రమ విక్రయాలు, రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే గోశాలల సామర్థ్యాన్ని పెంచే దిశగా చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. పరిష్కారం ఎటు? గోశాలల విస్తరణ, మేతకు సబ్సిడీ, పశుపాలకులకు ప్రత్యక్ష సహాయం వంటి చర్యలు తీసుకోకపోతే సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. గోమాతల రక్షణ కేవలం నినాదాలకు పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో అమలు కావాల్సిన అవసరం ఉందని పలువురు భావిస్తున్నారు. గోశాలలు, మేత, ప్రభుత్వ సహకారం సమగ్రంగా అందకపోతే గోమాతల భవితవ్యంపై ఉన్న ఆందోళనలు మరింత పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## గెలుపు దిశగా నీలి స్వప్న అడుగులు

**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి07(ప్రజాజ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌కు ఫిబ్రవరి 11న జరగబోయే ఎన్నికల్లో 51డివిజన్ నుంచి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై నీలి స్వప్న సోము శ్రీనివాస్ కార్పొరేటర్ అభ్యర్థిగా బరిలో నిలిచి ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. డివిజన్‌లోని కాలనీలు, వీధులు, నివాస ప్రాంతాల్లో గడప గడపకు ప్రచారం చేస్తూ ప్రజల సమస్యలను నేరుగా స్వప్న తెలుసుకుంటున్నారు. ప్రచారంలో భాగంగా నీలి స్వప్న సోము శ్రీనివాస్ మాట్లాడుతూ 51వ డివిజన్ చాలా ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోకుండా వెనుకబడి ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పారిశుద్ధ్య లోపాలు, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం, తాగునీటి కొరత వంటి సమస్యలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని పేర్కొన్నారు. తాము గెలుపొందిన వెంటనే ఈ మౌలిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి శాశ్వత పరిష్కారాలు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. డివిజన్‌లో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని, రోజువారీ చెత్త సేకరణ, డ్రైనేజీ కాలువల శుభ్రత, ఇందిరమ్మ ఇళ్లు మంజూరుకు సహకారం, దోమల నివారణ చర్యలు చేపడతామని తెలిపారు. ప్రతి కాలనీలో తాగునీరు సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుంటామని, అవసరమైన చోట కొత్త నీటి లైన్లు, బోర్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. యువత భవిష్యత్ పై ప్రత్యేక దృష్టి సారించి వారు ఉద్యోగాలు లేక నిరుద్యోగంతో యువత ఇబ్బంది పడుతోందని నీలి స్వప్న సోము శ్రీనివాస్ అన్నారు. యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎంఎస్ఎంఈ లోన్ల మంజూరులో పూర్తిస్థాయి సహకారం అందిస్తామని, చిన్న పరిశ్రమలు, వృత్తి వ్యాపారాలు ప్రారంభించేందుకు



మార్గనిర్దేశం చేస్తామని తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే కాకుండా, వారి ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. వృద్ధులు, నిరుపేదలు, దివ్యాంగుల సంక్షేమమే తమ ప్రధాన బాధ్యత అని స్వప్న స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు అందేలా చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు మధ్యవర్తులు లేకుండా నేరుగా ప్రజలకు చేరేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధులుగా ఎప్పుడూ డివిజన్‌లోనే ఉండి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పాలనలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే పార్టీ కాంగ్రెస్ అని వారు మరో మారు ప్రజలకు తెలిపారు. 51వ డివిజన్ ప్రజలు హస్తం గుర్తుకు ఓటు వేసి తమను గెలిపిస్తే, అభివృద్ధి పరంగా డివిజన్‌ను ఆదర్శంగా నిలబెడతామని ధీమా వ్యక్తం చేశారు. గడప గడపకు ప్రచారంలో నీలి దంపతులకు ప్రజలు నీరజనం పట్టారు. ప్రజల్లో స్పందన తమకు మరింత ఉత్సాహాన్నిస్తోందని నీలి దంపతులు ఆశాభావం వ్యక్తం చేసారు.



## పశుసంపద అభివృద్ధే లక్ష్యం: ఏల్లారం గ్రామపంచాయతీలో పశు షెడ్ ప్రారంభం

**ఆసిఫాబాద్ టౌన్ ఫిబ్రవరి 07 ప్రజా జ్యోతి:** ఏల్లారం గ్రామపంచాయతీ పరిధిలో పశుపోషణాభివృద్ధి లక్ష్యంగా నూతనంగా నిర్మించిన పశు షెడ్‌ను గ్రామ సర్పంచ్ కాత్లే నీలాబాయి అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాత్లే సీతారాం, ఏపీఓ బుచ్చన్న, ఈసీ & టీఏ మారుతి, ఫీల్డ్ అసిస్టెంట్ రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాత్లే నీలాబాయి మాట్లాడుతూ పశుపోషక రైతులకు ఈ పశు షెడ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, గ్రామ అభివృద్ధిలో భాగంగా ఇలాంటి మౌలిక వసతులు మరింతగా కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఉప సర్పంచ్ కాత్లే సీతారాం మాట్లాడుతూ గ్రామంలో పశుసంపద అభివృద్ధి వల్ల రైతుల ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని అన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు వెంకటస్వామి, రమేష్ తదితరులు పాల్గొని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అధికారులు గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమం గ్రామ ప్రజలు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఖిరిడీ గ్రామంలో ముమ్మర పారిశుద్ధ్యం

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి):** వాంకిడి మండలం ఖిరిడీ గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య లోపాలు ప్రజల జీవనంపై తీవ్ర ప్రభావం చూపడంతో గ్రామపంచాయతీ పాలకులు, అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామంలోని పలు వీధుల్లో మురికి డ్రైనేజీల్లో నెలల తరబడి పేరుకుపోయిన చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇతర చెత్త కారణంగా కాలువలు పూర్తిగా దుర్వాసనతో పేరుకుపోయాయి. దుర్వాసనతో పాటు దోమల బెడద తీవ్రంగా పెరిగింది. ఈ పరిస్థితి గ్రామస్తుల్లో తీవ్ర ఆందోళనకు ఇబ్బందులకు దారితీసింది. పాఠశాలలకు వెళ్లే పిల్లలు, రోజువారీ పనులకు వెళ్లే మహిళలు, వృద్ధులు మురుగు దుర్వాసన సమస్యతో ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దోమల వల్ల జ్వరాలు, వైరల్ వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందన్న భయంతో గ్రామంలో భద్రతాపరమైన ఆందోళన నెలకొంది. సమస్యపై గ్రామస్తులు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ సరైన స్పందన లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తమైంది. చివరికి పరిస్థితి చేయి దాటుతుండటాన్ని గమనించిన గ్రామపంచాయతీ అధికారులు, పాలకులు స్పందించి ప్రత్యేక పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా ప్రారంభించారు. పారిశుద్ధ్య కార్మికులను రంగంలోకి దింపి డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగిస్తున్నారు. ఈ చర్యలతో డ్రైనేజీల్లో నీటి ప్రవాహం క్రమంగా సవ్యంగా మారుతూ, గ్రామంలో పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగుపడుతున్నాయని అధికారులు, పాలకులు తెలిపారు. ఇలాంటి చర్యలు చేపట్టడం ద్వారా వ్యాధుల ముప్పును తగ్గించడమే లక్ష్యమని గ్రామపంచాయతీ పాలకులు అధికారులు పేర్కొన్నారు. పారిశుద్ధ్య పనులు ఒకరోజు కార్యక్రమంగా కాకుండా నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తామని, గ్రామంలోని ప్రతి వీధి, ప్రతి కాలువ శుభ్రంగా ఉండేలా పర్యవేక్షణ చేపడతామని స్పష్టం చేశారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజల పాత్ర కూడా కీలకమని గ్రామపంచాయతీ ప్రతినిధులు తెలిపారు.



# మౌన త్యాగానికి ఘన నివాళి

- అంబేద్కర్ నగర్‌లో మాతా రమాబాయి జయంతి
- అంబేద్కర్ విప్లవానికి వెన్నుదన్ను మాతా రమాబాయి సేవలకు నివాళులు
- కేవలం భార్య కాదుడ ఒక పోరాటం: మాతా రమాబాయి జయంతి వేడుకలు
- త్యాగం, సహనం, స్ఫూర్తిడ మాతా రమాబాయి జీవితం నేటి తరానికి ఆదర్శం
- నిశ్శబ్ద సేవలతో సామాజిక చరిత్రడ మాతా రమాబాయి జయంతి ఘనంగా
- మహిళా గౌరవానికి నిలువెత్తు ప్రతీకడ మాతా రమాబాయి అంబేద్కర్
- ఆమె ఆశయాలే నిజమైన నివాళిడ మాతా రమాబాయి జయంతి సందేశం

**ఆసిఫాబాద్,ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి):** మాతా రమాబాయి అంబేద్కర్ 128వ జయంతి వేడుకలు వాంకిడి మండల కేంద్రంలో అంబేద్కర్ నగర్‌లో ఘనంగా, భావోద్వేగ వాతావరణంలో నిర్వహించారు. సామాజిక అసమానతలు, మహిళలపై జరుగుతున్న వివక్షకు వ్యతిరేకంగా మౌనంగా పోరాడిన మాతా రమాబాయి అంబేద్కర్ సేవలను ఈ సందర్భంగా వక్తలు స్మరించుకున్నారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పిస్తూ, ఆమె జీవితం త్యాగానికి, సహనానికి ప్రతీక అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా సభ్యులు మంగళ ఉప్రే, శిల్పా దుర్గే మాట్లాడుతూ.. డా. బీఆర్ అంబేద్కర్ సామాజిక విప్లవానికి వెన్నుదన్నుగా నిలిచిన మాతా రమాబాయి అంబేద్కర్ జీవితం నేటి తరానికి ఒక ఆదర్శమని ఆకాంక్షించారు. పేదరికం, అనారోగ్యం, కుటుంబ కష్టాల మధ్యన కూడా భర్త ఆశయాల కోసం నిలబడి, తన వ్యక్తిగత జీవితాన్ని వెనక్కి నెట్టిన ఆమె త్యాగం చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతుందని అన్నారు.సమతా సైనిక్ దళ్ సభ్యులు విజయ్ ఉప్రే మాట్లాడుతూ.. మాతా రమాబాయి అంబేద్కర్‌ను కేవలం డా. అంబేద్కర్ భార్యగా మాత్రమే చూడడం తగదని అన్నారు.ఆమె స్వంతంగా ఒక పోరాట జీవితం గడిపారని, అంబేద్కర్ భావజాలం ప్రజల్లోకి వెళ్లేందుకు ఆమె చేసిన మౌన సేవలు అమూల్యమని తెలిపారు. మహిళల హక్కులు, గౌరవం కోసం ఆమె



చూపిన సహనం నేటి సమాజానికి బలమైన సందేశమని పేర్కొన్నారు.ఈ వేడుకల్లో మార్షల్స్‌గా అకాష్ దుర్గే, మున్నా ఉప్రే, సందేశ్ దొంగ్రే, క్రాంతి జాడే, శ్రీకాంత్ గేడం, సాయికుమార్ ఉప్రే, రితేష్ దుర్గే, ఉదయ్ దుర్గే, సచిన్, సామ్రాట్ ఉప్రే పాల్గొని కార్యక్రమాన్ని శాంతియుతంగా, క్రమబద్ధంగా నిర్వహించారు. వారి సహకారంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. మాతా రమాబాయి అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆమెకు నిజమైన నివాళి అని అన్నారు. సమాజంలో సమానత్వం, మానవ గౌరవం నెలకొనాలంటే ఆమె జీవితం నుంచి స్ఫూర్తి పొందాలని పిలుపునిచ్చారు. ఈ జయంతి వేడుకలు అంబేద్కర్ భావజాలాన్ని ప్రజల్లో మరింత లోతుగా చాటిచెప్పేలా సాగాయని స్థానికులు భావించారు.

# తుకుడోజీ మహారాజ్ అంతరాష్ట్ర సమ్మేళనంలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి





**ఆసిఫాబాద్ టౌన్ పిబ్రవరి 7 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ నియోజకవర్గ పరిధిలోని కేరమేరి మండలం గొయగాం గ్రామంలో రాష్ట్రసంత్ తుకుడోజీ మహారాజ్ అంతరాష్ట్ర సమ్మేళనం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తెలంగాణతో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ వంటి ఇతర రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు తరలిరావడంతో గొయగాం గ్రామం భక్తిభావంతో వెల్లివిరిసింది. సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ, తుకుడోజీ మహారాజ్ బోధించిన సామాజిక ఐక్యత, మానవత్వ విలువలు నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. భక్తులతో కలిసి కార్యక్రమంలో మమేకమై ఆధ్యాత్మిక సందేశాలను పంచుకున్నారు. విభిన్న రాష్ట్రాల ప్రజలు ఒకే వేదికపై కలడం ద్వారా ఈ సమ్మేళనం మతసామరస్యానికి, భారతీయ సంస్కృతికి ప్రతీకగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కేరమేరి వైస్ ఎంపీపీ కలాం కూడా ఎమ్మెల్యే గారితో కలిసి పాల్గొన్నారు.



## వ్యవసాయ బోర్లను నియంత్రించాలని వినతి.

**తాండూర్ ఫిబ్రవరి 7 ప్రజాజ్యోతి:** తాండూరు మండలంలోని రేచిని బారేపల్లి గ్రామంలో కొందరు వ్యవసాయ బోర్లు వేయడం వల్ల నీటి సమస్య ఏర్పడుతుందని తాండూర్ తహసిల్దార్ జోత్స్నకి వినతి పత్రం అందజేయడం జరిగింది. వ్యవసాయానికి సరిపడా నీరు అందకపోవడంతో మా గ్రామానికి 200 మీటర్ల దూరంలో ఒక గుంట భూమిని కొనుగోలు చేసి అందులో అధిక సంఖ్యలో బోర్లు వేసి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న వ్యవసాయం భూమికి అందించడానికి ప్రయత్నం చేస్తుండగా గ్రామస్తులందరూ కలిసి ఆ యొక్క బోరును అడ్డుకోవడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో త్రాగునీటి సమస్య ఏర్పడుతుందని అధికారులు స్పందించి మా గ్రామానికి దగ్గరలో వ్యవసాయ బోర్లు వేయకుండా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాము. వ్యవసాయానికి సంబంధించి బోర్లు రెండు కిలోమీటర్ల దూరంలో అనుమతులు ఇవ్వగలరని గ్రామ ప్రజలు కోరుతున్నారు. స్పందించిన తహసిల్దార్ మీ సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని గ్రామస్తులకు హామీ ఇవ్వడం జరిగింది.

# 44వ డివిజన్ బీజేపీ అభ్యర్థి బింగి సత్యనారాయణ ను గెలిపించాలి

**మంచిర్యాల, 7, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్ 44వ డివిజన్ బీజేపీ అభ్యర్థి బింగి సత్యనారాయణ గెలిపించాలని పద్మశాలి రాష్ట్ర నాయకులు కట్ల మంగ , గాదాసు బాపు లు శనివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారం లో ఓటర్లకు విజ్ఞప్తి చేశారు . బీజేపీ అభ్యర్థి బింగి సత్యనారాయణ ఇంటికి పద్మశాలి రాష్ట్ర నాయకులు కట్ల మంగ , గాదాసు బాపు ముఖ్య నాయకులు విచ్చేసి అభినందనాలను తెలిపారు . ఆ తర్వాత 44వ డివిజన్ లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో లో భాగంగా గెలుపే లక్ష్యంగా తన ప్రతిభతో, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వేరబెల్లి చరిస్మా తో తన గెలుపే ద్యేయంగా దూసుకుపోతున్నాడని అన్నారు . తన ఆత్మవిశ్వాసం ఒకటే తాను పుట్టి పెరిగిన రాంనగర్ వార్డ్ అభివృధి దిశగా తీసుకెళ్లాలననే సంకల్పం తో ముందుకు వెళ్తున్న యువ నాయకుడు అని కాబట్టి స్థానికుడు , మీ వాడు అయిన అభ్యర్థి బింగి సత్యనారాయణనను కార్పరేటర్ గెలిపించాలని కోరారు .



# ప్రధాని మోడీ సారథ్యంలో నగరాల అభివృద్ధి

**మంచిర్యాల, 7, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల కార్పొరేషన్ లో కమలం జెండా ఎగరాలని, తెలంగాణలో రానున్నది బిజెపి ప్రభుత్వమే అని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర గంగాధరరావు ఫడ్నవిస్ జోస్యం తెలిపారు . మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లోని మంచిర్యాల పట్టణం లో శనివారం విజయ శంఖరావ ర్యాలీని నిర్వహించారు .మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర గంగాధరరావు ఫడ్నవిస్ అదేవిధంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు లు ఇక్కడి బిజెపి నాయకులు ఏర్పాటు చేసిన రోడ్ షో సభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర గంగాధరరావు ఫడ్నవిస్ మాట్లాడుతూ,మంచిర్యాల లో మోడీ కమలం జండా ఎగరాలని ప్రజలకు పిలుపు నిచ్చి కోరారు . మంచిర్యాల కార్పొరేషన్ లో మెజార్టీ కార్పొరేటర్ సీట్లను గెలుచుకుని మేయర్ పీటంపై కమలం జండా ఎగురవేయాలని అన్నారు .ప్రధాని మోడీ సారథ్యంలో నగరాల అభివృద్ధి జరుగుతున్నదని అయన వివరించారు .మంచిర్యాలలో తనకు ప్రత్యేక అనుభంధం ఉందని, చదువుకునే రోజుల్లో ఇక్కడికి వచ్చినట్లు గుర్తు చేశారు.ఇక్కడ శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పాటు కోసం కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ , బిఆర్ఎస్ పార్టీ ల తీరును తీవ్రంగా విమర్శించారు .తెలంగాణలో బిజెపి ని గెలిపించి అభివృద్ధి ఎలా ఉంటుందో చూపిస్తామని అన్నారు .మహారాష్ట్ర లో వీస్తున్న గాలి తెలంగాణలోను వీస్తున్నదని అందుకే మంచిర్యాల మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థులను అందిని గెలిపించాలని మరోసారి ఓటర్లను ముఖ్యమంత్రి దేవేంద్ర గంగాధరరావు ఫడ్నవిస్ కోరారు .ఇక రోడ్ లో వీరికి ప్రజలు, బిజెపి శ్రేణులు, మార్కెట్ ఏరియాలోని వ్యాపారులు పూలు చల్లుతు ఘనంగా స్వాగతం పలికారు . భారత్ మతాకి జై అంటూ పెద్ద



ఎత్తున నినాదాలు చేశారు . ఈ రోడ్ షో సభా కార్యక్రమం పట్టణం మార్కెట్ రోడ్డులో గల లక్ష్మీనారాయణ మందిర్ నుంచి ముక్రాం చౌరస్తా మీదుగా అర్చన టెక్ చౌరస్తా, వెంకటేశ్వర టాకీస్ రోడ్డు ద్వారా అంబేద్కర్ ఐబి చౌరస్తా వరకు కొనసాగింది . ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంచిర్యాల జిల్లా మాజీ అధ్యక్షుడు ,సీనియర్ నాయకుడు రఘునాథ్ వెరబెల్లి ,బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ తో పాటు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో బిజెపి పార్టీ తరపున కార్పొరేటర్ లు గా పోటీ చేస్తున్న అభ్యార్తులు కూడా పాల్గొన్నారు.

**కమలం లో నూతన ఉత్సహం ..**

కాగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో తమ పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం స్వయంగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర గంగాధరరావు ఫడ్నవిస్ అలాగే బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు లు ఎన్నికల ప్రచారానికి వచ్చి ప్రచారం చేయడం తో కమలం శ్రేణుల్లో లో నూతన ఉత్సాహాన్ని నింపింది .తప్పకుండా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో తమదే గెలుపు అనే ధైర్యాన్ని నింపింది .

## అక్రిడిటేషన్ కార్డుల కొరకు దరఖాస్తుల స్వీకరణ

**జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, 7, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు అర్హులైన జర్నలిస్టుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, కలెక్టర్ కుమార్ దీపక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో అక్రిడిటేషన్ మాడ్యూల్ వెబ్ సైట్ ప్రారంభించడం జరిగిందని, 2026-28 సంవత్సరానికి గాను అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న అక్రిడిటేషన్ కార్డుల గడువు ఈ నెల 28వ తేదీతో ముగియనుందని, అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు నూతన అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. మీడియా యాజమాన్యాలు జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కొరకు తమ ప్రతినిధుల పేర్లను జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయానికి పంపించాలని, అట్టి జాబితాలో ఉన్న అభ్యర్థులు ఈ నెల9వ తేదీ నుండి https://ipr.telangana.gov.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తులను సమర్పించవచ్చని తెలిపారు.





## త్యాగమూర్తి రమాబాయి ను మహిళలు ఆదర్శంగా తీసుకోవాలి : బంతే భరద్వాజ్

**వాంకిడి ఫిబ్రవరి07( ప్రజా జ్యోతి):** త్యాగమూర్తి రమాబాయి ను మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని బౌద్ధ మతం గురు బంతే భరద్వాజ్ అన్నారు. శనివారం రోజూ మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో నిర్వహించిన 128వ జయంతి సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో పాల్గొని ఆయన మాట్లాడారు. రామ బాయి నలుగురు పిల్లలు చనిపోయిన అంబేద్కర్ చదువుకు ఆటంకం కలగకుండా జాగ్రత్త పడి సంసారాన్ని ముందుకు నడిపించిందని,దాంతో అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత కగల్గారని పేర్కొన్నారు.అంతకు ముందు రామ బాయి చిత్రపటానికి భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, అంబేద్కర్ సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం బుద్ధ వందన ఆలపించారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్,రమాబాయి మహిళా మండలి అధ్యక్షురాలు గంగుబాయి, భారతీయ బౌద్ధ మహాసభ మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజి, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, ఉపాధ్యక్షులు దుర్గం సునీల్ కుమార్, పూలే, సాహు అంబేద్కర్ బుద్ధ భూమి చైర్మెన్ సరోజ, నాయకులు రోషన్, రాజేశ్వర్ అరుణ్ రమేష్ మనోజ్ తోటపాటు మహిళలు,యువకులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించిన శ్రీమతి నడిపెల్లి ఉదయశ్రీ

**మంచిర్యాల, 7, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** రాబోయే మంచిర్యాల కార్పొరేషన్ ఎన్నికలను పురస్కరించుకొని 40,46,54 వ డివిజన్లలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల కారు గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ సతీమణి శ్రీమతి నడిపెల్లి ఉదయశ్రీ శనివారం ఇంటింటి ప్రచారంను నిర్వహించారు . అలాగే రాబోయే మంచిర్యాల కార్పొరేషన్ ఎన్నికలను పురస్కరించుకొని 3 వ డివిజన్ లో బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో పోటీ చేస్తున్న బెడక లక్ష్మీ గ బ్యాటు గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో డివిజన్లలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

## కాగజ్‌నగర్ బీజేపీ ప్రచారానికి ఫడ్నవీస్ హాజరు

**కాగజ్‌నగర్‌లో బీజేపీ ఎన్నికల హడావుడి ఫడ్నవీస్‌కు ఘన స్వాగతం**

**మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఫడ్నవీస్**

**ఎలిఫెంట్ ల్యాండింగ్ వద్ద ఫడ్నవీస్‌కు ఘన స్వాగతం**

**బీజేపీ విజయ లక్ష్యంతో కాగజ్‌నగర్‌లో ఫడ్నవీస్ ప్రచారం**

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి):** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాగజ్‌నగర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మహారాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు దేవేంద్ర ఫడ్నవీస్ కి ఎలిఫెంట్ ల్యాండింగ్ వద్ద ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎలగతి సుచిత్ ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాగజ్‌నగర్‌కు వచ్చిన ముఖ్యమంత్రి ఫడ్నవీస్ని చూసేందుకు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. బీజేపీ జెండాలు, నినాదాలతో ఎలిఫెంట్ ల్యాండింగ్ ప్రాంతం ఉత్సవ వాతావరణాన్ని తలపించింది. యువమోర్చా కార్యకర్తలు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసి అతిథికి స్వాగతం పలకడం గమనార్హం.ఈ సందర్భంగా ఎలగతి సుచిత్ మాట్లాడుతూ.. కాగజ్‌నగర్ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ విజయమే లక్ష్యంగా యువత, కార్యకర్తలు సమిష్టిగా పనిచేస్తున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర స్థాయిలో బీజేపీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ ప్రచారం సాగుతోందన్నారు. అనంతరం ఫడ్నవీస్ ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనగా, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఆయన వెంట ఉన్నారు. కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో బీజేపీకి ప్రజల నుంచి విశేషమైన ఆదరణ లభిస్తోందని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశాయి.



# మా ఓట్లు కొనడానికి రాకండి



**మంచిర్యాల, 7, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మా ఓట్లు కొనడానికి రాకండని 16వ డివిజన్ లో ఒక యువకుడు తన ఇంటి ముందు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ చర్చనీయాంశమైంది. డబ్బు, మద్యం చూపించి ఓట్లు కొనాలనే రాజకీయ సంస్కృతికి గట్టి చెంపపెట్టు వేసిన సందేశం ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. “నా ఇంటిలో మద్యానికి గాని, డబ్బుకి గానీ మా ఓట్లు అమ్మబడవు. నాకు దమ్ముంది డబ్బు, మద్యం తీసుకోకుండా ఓటు వేయడానికిడ మరి మీకు?” అనే ధైర్యవంతమైన నినాదంతో కూడిన ఫ్లెక్సీ మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్ ముల్కల్ల గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. ఈ ఫ్లెక్సీని కొత్తపల్లి శ్రీరామ్ మూర్తి తన ఇంటి ముందు ఏర్పాటు చేయగా, అది కేవలం ఒక బ్యానర్‌గా కాకుండాఓటర్ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది. “ఓటు అమ్మకం కాదుడ ఓటు బాధ్యత” అన్న సందేశాన్ని ఈ ఫ్లెక్సీ గట్టిగా చెబుతోంది. శ్రీరామ్ మూర్తి తన ఫ్లెక్సీ ద్వారా స్పష్టంగా చెప్పింది ఒక్కటే అంకితభావంతో పనిచేస్తూ, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేసే వారికి మాత్రమే నా ఓటు అని .ఇది ఒక రాజకీయ ప్రకటన కాదు; ఇది ఒక పౌరుడి విలువల ప్రకటన. మొదటిసారిగా జరుగుతున్న మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల వేళ, ఈ ఫ్లెక్సీ యువతకు, ఓటర్లకు ఒక మోటివేషన్‌లా మారింది. “డబ్బు కాదు, అభివృద్ధి కావాలి”, “మద్యం కాదు, మంచి నాయకత్వం కావాలి” అనే ఆలోచనలకు ఇది నాంది పలికిందని చెప్పవచ్చు . ఈ ఒక్క ఫ్లెక్సీ ఇప్పుడు ఒక వ్యక్తి స్వరం కాదు, మంచిర్యాల ప్రజల మనసులోనుండి వచ్చిన గర్జన. ఓటు విలువ తెలిసిన ఓటర్ ఉంటే, ప్రజాస్వామ్యం బలపడుతుందనే నిజాన్ని ఈ సంఘటన మరోసారి గుర్తు చేసింది.

# ప్రజా సేవకే నా జీవితం అంకితం



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 07(ప్రజాజ్యోతి):** మంచిర్యాల కార్పొరేషన్‌కు జరగనున్న ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో 14వ డివిజన్ రాజకీయ వాతావరణం ఆసక్తికరంగా మారింది.కాంగ్రెస్ పార్టీ తరపున అభ్యర్థిగా బరిలోకి దిగిన తూముల నరేష్ ప్రజాసేవ,అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగుతూ డివిజన్ ప్రజల నుంచి విశేష స్పందన పొందుతున్నారు.సామాజిక సేవే తన రాజకీయ జీవితం అని నిరూపిస్తూ తూముల నరేష్ ఇప్పటికే అనేక కార్యక్రమాలను చేపట్టారు.14వ డివిజన్‌లో గోదావరి ఒడ్డున గంగాదేవి ఆలయానికి భూమి దానం చేసి భక్తుల మనసు గెలుచుకోగా,పోషమ్మ దేవి ఆలయానికి తనవంతుగా ఆర్థిక సహాయం అందించి దేవాలయాల అభివృద్ధికి అండగా నిలిచారు. మతసామరస్యం,సంస్కృతి పరిరక్షణకు ఆయన ఇచ్చే ప్రాధాన్యతను ఇది చాటుతోంది.అలాగే తన తండ్రి తూముల భీమయ్య పేరుతో ఏర్పాటు చేసిన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నారు.పేదల సహాయం, విద్యార్థులకు చేయూత, అత్యవసర వైద్య సహాయం వంటి కార్యక్రమాల ద్వారా అనేక కుటుంబాలకు తూముల నరేష్ అండగా నిలిచారు.ం ాజకీయ లాభాలకన్నా ప్రజల అవసరాలకే ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగడం ఆయన ప్రత్యేకతగా మారింది.రాబోయే రోజుల్లో 14వ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని తూముల నరేష్ స్పష్టం చేస్తున్నారు14 వ డివిజన్‌లో తాగునీటి సమస్యల పరిష్కారం,మెరుగైన రహదారులు,డ్రైనేజీ వ్యవస్థ,పారిశుధ్యం,వీధి దీపాల ఏర్పాటు వంటి మౌలిక వసతుల అభివృద్ధితో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించనున్నట్లు ఆయన తెలిపారు.ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ,వాటికి పరిష్కార మార్గాలు సూచిస్తూ ప్రజలకు భరోసా ఇస్తున్నారు.ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిగా తనను నిరూపించుకుంటానని తూముల నరేష్ చెబుతున్నారు. తూముల నరేష్ చేపట్టిన సేవా కార్యక్రమాలు,అభివృద్ధి పట్ల చూపుతున్న చిత్తశుద్ధిని గమనించిన 14 వ డివిజన్ ప్రజలు ఆయనకు ఓటు వేయడానికి మొగ్గు చూపుతున్నారు.ఈఎన్నికల్లో 14 వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీకి అనుకూల వాతావరణం ఏర్పడిందని రాజకీయ వర్గాల్లో చర్చ జోరుగా జరుగుతోంది.

# 4వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి జయంతి ప్రవీణ్ ధారావత్

**వాంకిడి పీబ్రవరి 07(ప్రజాజ్యోతి ):** ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని 4వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి జయంతి ప్రవీణ్ ధారావత్ అన్నారు. శనివారం కాలనీ వాసులతో కలిసి కాలనీలో ఇంటిం టా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 4వ వార్డులో నెలకొన్న అపరిష్కృత సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. గత పాలనలో వార్డులో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు.ఆసిఫాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్, డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణ గార్ల సహకారంతో కాలనీకి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి ఆదర్శవంత కాలనీగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటు పడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ప్రజలు ఆదరించి రానున్న ఎన్నికల్లో తన చేతి గుర్తుకు ఓట్లువేసి భారీ మెజార్టీతో గెలి పించాలన్నారు.




# మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాల కు అద్దె భవనమే దిక్కు.

### జిల్లాలో బిసి పిల్లల పరిస్థితి దారుణం

**కొమరం భీం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 07 ప్రజా జ్యోతి:** కొమరం భీం జిల్లాలో గల మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాలకు నేటికి కూడా అద్దె భవనమే దిక్కు పేద బీసీ విద్యార్థుల కు సరైన విద్య అందకపోవడం అద్దె భవనాల్లో అన్ని వసతులు లేకపోవడం చూడడానికి పెద్ద పెద్ద భవనాల లు అందులో వసతులు శూన్యం హాస్టల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల పనితీరు ను పరిశీలించే పై అధికారి లేకపోవడం చుట్టం చూపుకైనా చూడని అధికారుల పనితీరుపై జిల్లాలో చర్చనియాంశంగా మారిన వైనం పక్క జిల్లాలో ఫుడ్ పాయిజన్ తో పిల్లలు అల్లాడిపోతుంటే ఇక్కడి అధికారుల్లో చలనం లేకపోవడం ప్రజల కోసమే ప్రభుత్వ అధికారులు పనిచేస్తున్నారా లేక పైసల కోసమే పని చేస్తున్నారా అన్న సందేహం కలగక మానదు అంటున్న స్థానిక ప్రజానికం ఇప్పటికైనా సంబంధిత పాలన అధికారి కొమరం భీం జిల్లాలో గల మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల హాస్టల్ ను వెంటనే సందర్శించి అక్కడి ఉపాధ్యాయుల పనితీరును హాస్టల్ లో గల మౌలిక వసతులను పరిశీలించి ప్రభుత్వానికి నివేదికలు సమర్పించాలని కోరిన స్థానికులు

# అట్టహాసంగా మంచిర్యాల నియోజకవర్గ సీఎం కప్ ఆటల పోటీలు......

**మంచిర్యాల, 7, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల బాయ్స్ హై స్కూల్ క్రీడా ప్రాంగణంలో అట్టహాసంగా మంచిర్యాల నియోజకవర్గ సీఎం కప్ ఆటల పోటీలు శనివారం అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి ఇందులో మంచిర్యాల నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు . ఈ పోటీలలో మంచిర్యాల నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి దాదాపు 800 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో వాలీబాల్, కబడ్డీ , ఖో ఖో, ఫుట్బాల్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్, యోగ. క్రీడాంశాలలో ఆటలను నిర్వహించారు. ఇక్కడ గెలుపొందిన క్రీడాకారులు ఈనెల 13 నుంచి జరగబోయే జిల్లా స్థాయి సీఎం కప్ ఆటల పోటీలలో పాల్గొంటారని మంచిర్యాల జిల్లా డివైెస్ ఓ హనుమంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాస రావు, మంచిర్యాల మండల విద్యాధికారి, మాళవిదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, బండి రమేశ్, దండేపల్లి మండల విద్యాధికారి మంత్రి రాజు, మంచిర్యాల జిల్లా ఎస్జిఎఫ్ సెక్రెటరీ ఎండి యాకూబ్, కెలో ఇండియా బాక్సింగ్ రాజేష్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రమేష్. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మైలారం శ్రీనివాస్, వ్యాయమ విద్య ఉపాధ్యాయ సంఘం నాయకులు రేణి రాజయ్య కె.రామ్మోహన్రావు, సూర సుదర్శన్, సిరంగి గోపాల్, బెల్లం శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ఆర్ శ్రీనివాస్ రెడ్డి, విట్టల్, సంతోష్, విజయ్ నందం శ్రీనివాస్, కే జ్యోతి, సాగర్, రోజి వరకుమారి, ఏ వరలక్ష్మి, గుమాస వరలక్ష్మి, సాగర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# ఆహార భద్రతా శాఖ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, 7, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** జిల్లాలో ఆహార భద్రత శాఖ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో శనివారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య తో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆహార భద్రత అధికారి వాసురామ్ తో సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, ఆహార సంబంధిత వ్యాపార, వాణిజ్య సంస్థల నుండి ఆహార భద్రత శాఖ అధికారులు ఆహార నమూనాలు సేకరించి నాణ్యత ప్రమాణాలు పరీక్షించాలని తెలిపారు. ప్రతినిత్యం క్షేత్రస్థాయిలో పర్యటించాలని, వివిధ యాజమాన్యాల కింద కొనసాగుతున్న ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలలో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతను పరీక్షించాలని, ఆహార సంబంధిత వ్యాపార, వాణిజ్య సంస్థలలో కలిగి ఉన్న ఆహారం కాల పరిమితి, నాణ్యత పరీక్షించాలని, సంబంధిత సంస్థలు కలిగి ఉన్న ధ్రువపత్రాలు పరిశీలించాలన్నారు . సరైన పత్రాలు లేని సంస్థలపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులు శుభ్రత ప్రమాణాలు పాటించేలా అవగాహన కల్పించాలని, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అందిస్తున్న పౌష్టిక ఆహారం నమూనాలను సేకరించి పరీక్షించాలన్నారు. ఆహార సంస్థలకు సంబంధించిన ట్రేడ్ లైసెన్స్ లను పరిశీలించి కాలపరిమితి ముగిసిన వాటి వివరాలతో సంబంధిత మున్సిపాలిటీ, జిల్లా పంచాయతీ శాఖ కార్యాలయానికి నివేదిక అందించాలని తెలిపారు. కాల పరిమితి ముగిసిన ఆహార పదార్థాలు లభించినట్లయితే పూర్తి వివరాలతో నివేదిక అందించాలని, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆహార పదార్థాల నాణ్యత సంబంధించిన ఫిర్యాదుల కొరకు 7981904028 నంబర్ లో సంప్రదించవచ్చని, ఆన్ లైన్ లో https://foscos.fssai.gov.in వెబ్ సైట్ లో సంబంధిత వివరాలతో పాటు ఫోటో అప్ లోడ్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఆహారం నాణ్యత, ట్రేడ్ లైసెన్స్ లపై ఫిర్యాదు చేయాలనుకునే వారు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని ఫుడ్ సేఫ్టీ విభాగంలో రాతపూర్వకంగా చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆహార భద్రత అధికారి మహేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాయకుడిని కాదు ప్రజలకు సేవకుడిని

**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి07(ప్రజాజ్యోతి) :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో 15 డివిజన్‌లో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. బీఆర్ఎస్ పార్టీ తరపున కారు గుర్తుపై మొగిలి సత్యం ఎన్నికల బరిలో నిలిచిన విషయం ప్రజలందరికి తెలిసిందే. బడా వ్యాపరీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, బీజేపీ పార్టీ తరపున మాజీ సర్పంచ్, ఎం.పి.టి.సి పదవి చేపట్టిన వ్యక్తి ఎన్నికల బరిలో ఉండటంతో ప్రజలు ప్రజా మనిషిగా గుర్తించిన న్యాయవాదిగా సేవలు అందించిన మొగిలి సత్యానికి నీరజనాలు పడుతున్నారు.



### గడప గడపకు ప్రచారం ప్రజల్లో ఉత్సాహం

ఈఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం నిర్వహించిన గడప గడపకు కార్యక్రమం 15వ డివిజన్ ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, బిఆర్ఎస్ నాయకుడు విజిత్ రావు పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రజలతో మమేకమయ్యారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి పనులను వివరించడంతో పాటు, మొగిలి సత్యాన్ని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. 15వ డివిజన్ ప్రజలు పెద్ద ఎత్తున ఈ ప్రచారంలో పాల్గొని, తమ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. కారు గుర్తుకు మద్దతు తెలుపుతూ, మొగిలి సత్యం విజయం ఖాయమని స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలను ఆకర్షించేందుకు చెప్పిన హామీలు అమలుకాకపోవడం వల్ల ప్రజలు నేడు తీవ్ర నిరాశలో ఉన్నారని అన్నారు. ఆడపడుచులకు వివాహ కానుకగా కల్యాణ లక్ష్మితో పాటుగా తులం బంగారం ఇస్తామని చెప్పి మహిళలను మోసం చేశారని, రైతు భరోసా పేరుతో రైతులను నట్టేట ముంచేశారని విమర్శించారు. దళితులకు 15 లక్షల దళిత బంధు ఇస్తామని చెప్పి ఆ హామీకి అర్థం లేకుండా చేశారని, నాలుగు వేల ఐదు వందల పెన్షన్ పేరుతో వృద్ధుల ఆశ కల్గించి మోసం చేసారని ఆరోపించారు. ప్రజల సమస్యలు పట్టించుకోకుండా కేవలం అధికార దాహంతో పాలన సాగిస్తోందని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

### కేసీఆర్ పాలనను గుర్తు చేసిన బీఆర్ఎస్ నేతలు

ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నేతలు, కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు గుర్తు చేశారు. సంక్షేమ పథకాలు నిజంగా ప్రజలకు చేరాయా? కాదా? అన్నదాన్ని ప్రజలే అలోచించి ఓటు వేయాలని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో రైతులు, పేదలు, మహిళలు, యువత అందరికీ లబ్ధి చేకూరిందని వివరించారు. 24 గంటల ప్రజలకు అందుబాటులో ఉంటా తనను గెలిపిస్తే 15వ డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని మొగిలి సత్యం హామీ ఇచ్చారు. 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రతి సమస్యకు వెంటనే స్పందిస్తానని తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టుతానని స్పష్టం చేశారు. అవినీతిపై పోరాటం చేస్తావేంపల్లి గ్రామ పంచాయతీలోగా కొనసాగిన సమయంలో అవినీతి కార్యకలాపాల పై, ప్రస్తుత మంచిర్యాల కార్పొరేషన్ 15 వ డివిజన్‌ను గతంలో పాలించిన (సర్పంచ్) ప్రజాప్రతినిధులు చేసిన అవినీతిని పూర్తిగా బయటపెడతానని మొగిలి సత్యం ప్రకటించారు.

# జోరుగా కారు అభ్యర్థుల ప్రచారం.

**లక్షెట్టిపేట, ఫిబ్రవరి 7(ప్రజాజ్యోతి):** పట్టణంలోని పలు వార్డ్ లలో బీ ఆర్ ఎస్ అభ్యర్థుల తరపున ఆ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ రావు స్థానిక నాయకులతో కలిసి శనివారం ప్రచారం నిర్వహించారు. పలు వార్డ్ లలో బీఆర్ఎస్ అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రకాలుగా అభివృద్ధి చెందితే, నేడు కాంగ్రెస్, బీజేపీ రాజకీయాలతో ఎన్నో సమస్యలు ప్రజలకు ఇబ్బందిగా మారినట్లు తెలిపారు. లక్షెట్టిపేట మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ తోనే సాధ్యమవుతుందని ప్రజలకు హామీ ఇచ్చారు. అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు మాజీ సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టినవే అని ప్రజలకు అవగాహన కల్పించారు. 13 వ వార్డ్ లో బీఆర్ఎస్ చైర్మన్ అభ్యర్థి తొగరు ప్రభాకర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఇంటింటికి తిరిగి కార్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. మరోసారి అవకాశం ఇస్తే మరింతగా మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ ప్రచారంలో విజిత్ రావు వెంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, నాయకులు సుధాకర్, బాపు, సతీష్ గౌడ్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మంచిర్యాల లో శివాజీ విగ్రహం స్థాపిస్తాను ,

**హామీ ఇచ్చిన మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేందర్ ఫడ్నవీస్**



**మంచిర్యాల, 7, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేందర్ ఫడ్నవీస్ శనివారం మంచిర్యాల కి వచ్చిన సందర్భంగా శివాజీ విగ్రహ సదన సమితి నాయకులు అధ్యక్షులు కర్ణకంటి రవీందర్ ,తదితరలు మంచిర్యాల శివాజీ మహారాజ్ విగ్రహ స్థాపన కొరకు వినతి పత్రం ఇచ్చారు. స్వయంగా వారే వచ్చి మంచిర్యాల లో అంగరంగ వైభవంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం స్థాపిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని కర్ణకంటి రవీందర్ తెలిపారు. సందర్భంగా వారికి ధన్యవాదాలని అన్నారు.

# ఆసిఫాబాద్‌లో ఎమ్మెల్యే కోవ లక్ష్మి బిఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి ప్రచారం

**ఆసిఫాబాద్ టౌన్ ఫిబ్రవరి 7 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మి మరియు బిఆర్ఎస్ నాయకురాలు మర్సకోల సరస్వతి మునిసిపల్ బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థుల విజయానికి ఉత్సాహంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు 10వ వార్డ్ అభ్యర్థి దూడల అశోక్, 5వ వార్డ్ అభ్యర్థి అయోషా తస్కిన్, 18వ వార్డ్ అభ్యర్థి మలేఖ ఖాజ్రాన్ బేగం, 17వ వార్డ్ అభ్యర్థి ఎం.డీ. అహ్మద్ గారి గెలుపు కోసం స్థానిక ప్రజలతో నేరుగా మమేకమై మద్దతు కోరారు. ప్రచారం స్థానిక వర్గాల్లో పాజిటివ్ స్పందన పొందుతూ, బిఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి అనుకూల పరిస్థితులు ఏర్పడాయని అభిప్రాయపడుతున్నారు.



# మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో జనసముద్రం..

**‹ శ్రీరాంపూర్ కాలనీ మార్కెట్ వద్ద కాంగ్రెస్ కార్నర్ మీటింగ్‌కు వెల్లువెత్తిన ప్రజలు**



**మంచిర్యాల, 7, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా మంచిర్యాల నియోజకవర్గం పరిధిలోని శ్రీరాంపూర్ కాలనీ మార్కెట్ వద్ద నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్నర్ మీటింగ్ జనసముద్రంగా మారింది. 3, 4, 5, 6, 7, 29 డివిజన్ల కాంగ్రెస్ అభ్యర్థుల ప్రచారంలో భాగంగా జరిగిన ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఖఈ కార్నర్ మీటింగ్‌కు ముఖ్య అతిథులుగా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్,, మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ,, ఎమ్మెల్యే తనయుడు కొక్కిరాల చరణ్ రావు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు మాట్లాడుతూ, మంచిర్యాల నగర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు అందుబాటులో ఉండే పాలన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని స్పష్టం చేశారు. 3, 4, 5, 6, 7, 29 డివిజన్ల కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థులకు మీ అమూల్యమైన ఓటును 'చేతి' గుర్తుకు వేసి గెలిపించాలని ప్రజలను హృదయపూర్వకంగా కోరారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ, ప్రజల నుంచి లభిస్తున్న స్పందన చూస్తే, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అనుకూల వాతావరణం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. అందరు గెలుపు గురించి నేతలు విశ్వాసం వ్యక్తం చేశారు. కార్నర్ మీటింగ్ మొత్తం ఉత్సాహభరిత నినాదాలతో, ప్రజల అపూర్వ మద్దతుతో సాగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకురాలుతో పాటు వివిధ డివిజన్లకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

# మత్తులో ఓటు దండుకునే రాజకీయ యత్నాలు

**మంచిర్యాలరూరల్ ఫిబ్రవరి07(ప్రజాజ్యోతి):** ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పండుగలాంటివి అని పుస్తకాల్లో చదువుకున్నాం.కానీ నేటి సమాజంలో ఆ పండుగ ఒక విషాద నాటకంగా మారింది. ప్రజల చేతుల్లో ఉండాల్సిన అధికారం,వారి విజ్ఞత, వారి స్వేచ్ఛ ఇవన్నీ మద్యం సీసాల కింద,నోట్ల కట్టల కింద నలిగిపోతున్నాయి.ఓటు హక్కు ఒక పవిత్ర ఆయుధం అయితే,దాన్ని మత్తులో ముంచి దోచుకోవడమే కొంతమంది రాజకీయ పార్టీల ప్రధాన వ్యూహంగా మారింది.ఇది కేవలం ఎన్నికల దురాచారం కాదు. ఇది ప్రజాస్వామ్యంపై జరుగుతున్న నెమ్మదైన హత్య.మద్యం, డబ్బు ఓటు కొనే రాజకీయ వ్యాపారంఎన్నికల వేళ గ్రామాల నుంచి పట్టణాల వరకూ ఒకే దృశ్యం. రాత్రి వేళల్లో వాహనాలు ,సంచులు, సీసాలు, నోట్లు. పేదరికాన్ని, నిరుద్యోగాన్ని, అసహాయతను ఆసరాగా చేసుకుని ప్రజల్ని మత్తులో ముంచి ఓటు దండుకునే ప్రయత్నాలు జోరుగా సాగుతున్నాయి.ఇవాళ ఒక బాటిల్‌డ రేపు ఐదేళ్ల నరకం.ఇవాళ ఒక నోటుడ రేపు జీవితాంతం అప్పులే.ఈనిజాన్ని తెలుసుకునే స్థితిలో కూడా చాలామంది "ఇవాళ తీసుకుందాం, ఓటు మన ఇష్టం" అంటూ తమను తాము మోసం చేసుకుంటున్నారు. కానీ ఓటు మనిషి ఇష్టం మాత్రమే కాదు అది సమాజం మీద ఉన్న బాధ్యత.ఓటు అంటే ఒక్క రోజు కాదు ఐదేళ్ల తీర్పు ఓటు వేసే రోజు ఒక్కరోజే.కానీ దాని ఫలితం ఐదేళ్లు.ఆ ఐదేళ్లలో తాగునీటి కొరత ఉంటే, రోడ్లు పాడైపోతే? ఆసుపత్రుల్లో వైద్యం దొరకకపోతే, యువత ఉద్యోగాల కోసం వలస వెళ్ళాల్సి వస్తే, మహిళలకు భద్రత లేకపోతే,అప్పుడు మత్తు ఇచ్చిన నాయకుడు కనిపించడు.నోటు ఇచ్చిన పార్టీ దరిదాపుల్లో ఉండదు.మిగిలేది మీ బాధ మాత్రమే. మీ కుటుంబం కన్నీళ్లే.విజ్ఞత అంటే చదువు కాదు ఆలోచన విజ్ఞత అంటే డిగ్రీలు కాదు. విజ్ఞత అంటే సరైనదితప్పు గుర్తించే చైతన్యం. ఆ చైతన్యాన్ని మద్యం మత్తుకు అమ్మితే, మనిషి ఓటరు కాదు ఓ సాధనంగా మారిపోతాడు.నేడు విజ్ఞత మరిస్తే, రేపు అదే నాయకులు మిమ్మల్ని మరిచిపోతారు. ఈరోజు ప్రశ్నించకపోతే, రేపు మీసమస్యలకు ఎవరు సమాధానం ఇవ్వరు. ప్రజల మౌనం రాజకీయ దోపిడీకి బలమైన ఆయుధం ప్రజలు మౌనంగా ఉంటే నాయకులు అహంకారంతో రాజ్యమేలుతారు. "ఎవరూ అడగరు, ఎవరూ ప్రశ్నించరు" అనే ధీమాతో ప్రజల్ని మరింత దోచుకుంటారు. మత్తు ఇచ్చి ఓటు దండుకోవడం వాళ్లకు అలవాటుగా మారుతుంది. ప్రజల మౌనం ప్రజాస్వామ్యానికి శత్రువు. ప్రజల ప్రశ్నే ప్రజాస్వామ్యానికి ప్రాణం. అభ్యర్థి చరిత్రే మీ భవిష్యత్తు పటము ఎవడు అభ్యర్థి!ఎక్కడి వాడు!ఇంతకుముందు ఏం చేశాడు!ప్రజల కోసం నిలబడ్డాడా!లేదా ఎన్నికలప్పుడు మాత్రమే కనిపిస్తాడా? ఈ ప్రశ్నలకు సమాధానం వెతకకుండా మత్తులో ఓటు వేస్తే, అది మీ భవిష్యత్తును మీరే తాకట్టు పెట్టినట్లే.మార్పు నాయకులతో కాదు ఓటర్లతో దేశం మారాలంటే పార్టీలు మారడం కాదు.ఓటరు మారాలి. మత్తును తిరస్కరించాలి. డబ్బును తృణీకరించాలి. నిజాయితీని ఎంచుకోవాలి. ఒక్క ఓటు చైతన్యంతో పడితే, వెయ్యి మత్తు సీసాలు పనికిరావు.ఒక్క ఓటు నిజాయితీతో పడితే, లక్షల నోట్లు ఓడిపోతాయి.ఓటర్లరా ఈసారి మోసపోవద్దు.మత్తుకు లొంగవద్దు. మీ ఓటును అమ్ముకోవద్దు.విజ్ఞత మరిస్తే అదే మీ పరిస్థితి.చైతన్యంతో ఓటు వేస్తే అదే మీ భవిష్యత్తు.

# జిల్లా స్థాయి షాట్ పుట్ లో పథకాలు సాధించిన ఎల్లాపూర్ విద్యార్థులు

**సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి**

**ఖానాపూర్ ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి ) :** సీఎం క్రీడల్లో భాగంగా ఖానాపూర్ మండలం ఎల్లాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థులు జిల్లాస్థాయి షాట్ పుట్ లో కౌశ్య పథకాలను పొందారని ఇందులో ఏ మమత పథకం సాధించి తమ గ్రామానికి వన్నెతెచ్చిందని సర్పంచ్ఏలేటి ప్రశాంత్ రెడ్డి మండల స్థాయి క్రీడల్లో సైతం ఎల్లాపూర్ విద్యార్థులు కోకో కబడ్డీలో రన్నర్ గా రాణించారని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు





# విద్యుత్ సరఫరాలో ఎలాంటి లోపాలున్న ఫిర్యాదులను మీటర్ నెంబర్ అడ్రస్ తోసహా నమోదు చేయాలి

**ఫిబ్రవరి 7, సిర్పూర్(టి) నియోజకవర్గం ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రంలో ని సబ్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రింట్అండ్ ఎలక్ట్రానిక్ మీడియాసమావేశంలోతెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సమస్త కన్స్యూమర్ గ్రీవెన్సెస్ రిడ్రేసల్ ఫోరం చైర్ పర్సన్ ఎరుకల నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని టెక్నికల్ మెంబర్ సలంద్ర రామకృష్ణ, ఫైనాన్స్ నెంబర్ సత్యనారాయణ,4వ ఇండిపెం డెంట్ మెంబర్ మద్రిపల్లి రాజా గౌడ్ లతో కలసి చైర్ పర్సన్ సత్యనారాయణ మాట్లాడుతు టీజీఎస్ పిడిసిఎల్ పరిధిలో నిజామాబాద్, ఆదిలాబాద్, కామారెడ్డి, నిర్మల్,మంచిర్యాల్,ఆసిఫాబాద్, రాజన్న సిరిసిల్ల,జగిత్యాల జిల్లాల హెచ్ టి,ఎల్ టి, వినియో గదారుల విద్యుత్ సమస్యలను పరిష్కరించడానిక ఖవిద్యుత్ ఫోరం అందుబాటులో ఉందని విద్యుత్ సమస్యలుఎలాంటి సేవ లోపాలు ఉన్న విద్యుత్ ఫోరంకు ఫిర్యాదు చేయాలని అన్నారు.తమ విద్యుత్ సమస్యల ఫిర్యాదును రాతపూర్వకంగా రాసి సర్వీస్ కనెక్షన్ (మీటర్) నెంబర్ పూర్తి వివరాలు చిరునా మాతో కూడిన ప్రజా ఫిర్యాదును ఉత్తర తెలం గాణ ప్రాంత విద్యుత్ పంపిన సంస్థకు, కన్స్యూమర్ గ్రీవెన్సెస్ రిడ్రేసల్ ఫోరమ్ పవర్ హౌస్ కాంపౌండ్ వర్ని రోడ్ నిజాంబాద్ జిల్లా తెలంగాణ రాష్ట్రం కు పోస్టుల ద్వారా గాని లేదా సిజిఆర్ 2 ఎన్ ఐ జెడ్ ఏ ఎం ఏ బి ఏ డిఏజిమెయిల్.కం కు మెయిల్ ద్వారా గాని లేదా వ్యక్తిగతంగా గాని అదేవిధంగా 8712481312/ 8712481315/ 8712481317/8712485207 వాట్సాప్ నంబర్లపై లేదా టోల్ ఫ్రీనెంబర్ 1912 పై తమ విద్యుత్ సమస్యలపై కార్యాలయానికి లిఖితపూర్వకముగా ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. విద్యుత్ సరఫరాలో వచ్చే అంతరాయ ములు,విద్యుత్ మీటర్ సమస్య లు,విద్యుత్ హెచ్చుతగ్గు సమ స్యలు,మీటర్ ఎక్కువగా తిరుగు సమస్యలు,విద్యుత్ బిల్లుఎక్కువ వచ్చుట,అదేవిధంగా కొత్త సర్వీసు మీటర్లు అదనపు లోడు ఇచ్చుట,విద్యుత్ సమస్యలు నిరాకరణ లేక జాప్యం డిస్ట్రిబ్యూషన్, ట్రాన్స్ఫార్మర్ సమస్యలు ఓవర్లోడ్ కాలి పోవుట ఎల్ టి కేటగిరి మార్చుట ఫేస్ మార్చుట విద్యుత్ సమస్యకు సంబంధించి ఇతర సమస్యలు మీ విద్యుత్ కు సంబంధించిన అన్ని రకాల సమస్యలు ఫిర్యాదు చేయడానికి ఎలాంటి రుసుము చెల్లించిన అవసరం లేదని అన్నారు. అదేవిధంగా ఫిర్యాదు చేయడానికి వకీలు (లాయర్లను) కూడా పెట్టవలసిన అవసరం లేదని అన్నారు.నేరుగా మీ విద్యుత్ సమస్యలు తెలుసుకుని పరిష్కరించడానికి విద్యుత్ ఫోరం సభ్యులు మీ దగ్గరికి వచ్చి విద్యుత్ సమస్యల పరిష్కారానికి కావలసిన వివరాలు సేకరిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సబ్ డివిజన్ విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో జనసముద్రం..

శ్రీరాంపూర్ కాలనీ మార్కెట్ వద్ద కాంగ్రెస్ కార్నర్ మీటింగ్‌కు వెల్లువెత్తిన ప్రజలు



**మంచిర్యాల, 7, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా మంచిర్యాల నియోజకవర్గం పరిధిలోని శ్రీరాంపూర్ కాలనీ మార్కెట్ వద్ద నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్నర్ మీటింగ్ జనసముద్రంగా మారింది. 3, 4, 5, 6, 7, 29 డివిజన్ల కాంగ్రెస్ అభ్యర్థుల ప్రచారంలో భాగంగా జరిగిన ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఖఈ కార్నర్ మీటింగ్‌కు ముఖ్య అతిథులుగా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్,, మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ,, ఎమ్మెల్యే తనయుడు కొక్కిరాల చరణ్ రావు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు మాట్లాడుతూ, మంచిర్యాల నగర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు అందుబాటులో ఉండే పాలన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని స్పష్టం చేశారు. 3, 4, 5, 6, 7, 29 డివిజన్ల కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థులకు మీ అమూల్యమైన ఓటును 'చేతి' గుర్తుకు వేసి గెలిపించాలని ప్రజలను హృదయపూర్వకంగా కోరారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ, ప్రజల నుంచి లభిస్తున్న స్పందన చూస్తే, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అనుకూల వాతావరణం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. అందరు గెలుపు గురించి నేతలు విశ్వాసం వ్యక్తం చేశారు. కార్నర్ మీటింగ్ మొత్తం ఉత్సాహభరిత నినాదాలతో, ప్రజల అపూర్వ మద్దతుతో సాగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకురాలుతో పాటు వివిధ డివిజన్లకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

# మత్తులో ఓటు దండుకునే రాజకీయ యత్నాలు

**మంచిర్యాలరూరల్ ఫిబ్రవరి07(ప్రజాజ్యోతి):** ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పండుగలాంటివి అని పుస్తకాల్లో చదువుకున్నాం.కానీ నేటి సమాజంలో ఆ పండుగ ఒక విషాద నాటకంగా మారింది. ప్రజల చేతుల్లో ఉండాల్సిన అధికారం,వారి విజ్ఞత, వారి స్వేచ్ఛ ఇవన్నీ మద్యం సీసాల కింద,నోట్ల కట్టల కింద నలిగిపోతున్నాయి.ఓటు హక్కు ఒక పవిత్ర ఆయుధం అయితే,దాన్ని మత్తులో ముంచి దోచుకోవడమే కొంతమంది రాజకీయ పార్టీల ప్రధాన వ్యూహంగా మారింది.ఇది కేవలం ఎన్నికల దురాచారం కాదు. ఇది ప్రజాస్వామ్యంపై జరుగుతున్న నెమ్మదైన హత్య.మద్యం, డబ్బు ఓటు కొనే రాజకీయ వ్యాపారంఎన్నికల వేళ గ్రామాల నుంచి పట్టణాల వరకూ ఒకే దృశ్యం. రాత్రి వేళల్లో వాహనాలు ,సంచులు, సీసాలు, నోట్లు. పేదరికాన్ని, నిరుద్యోగాన్ని, అసహాయతను ఆసరాగా చేసుకుని ప్రజల్ని మత్తులో ముంచి ఓటు దండుకునే ప్రయత్నాలు జోరుగా సాగుతున్నాయి.ఇవాళ ఒక బాటిల్‌డ రేపు ఐదేళ్ల నరకం.ఇవాళ ఒక నోటుడ రేపు జీవితాంతం అప్పులే.ఈనిజాన్ని తెలుసుకునే స్థితిలో కూడా చాలామంది "ఇవాళ తీసుకుందాం, ఓటు మన ఇష్టం" అంటూ తమను తాము మోసం చేసుకుంటున్నారు. కానీ ఓటు మనిషి ఇష్టం మాత్రమే కాదు అది సమాజం మీద ఉన్న బాధ్యత.ఓటు అంటే ఒక్క రోజు కాదు ఐదేళ్ల తీర్పు ఓటు వేసే రోజు ఒక్కరోజే.కానీ దాని ఫలితం ఐదేళ్లు.ఆ ఐదేళ్లలో తాగునీటి కొరత ఉంటే, రోడ్లు పాడైపోతే? ఆసుపత్రుల్లో వైద్యం దొరకకపోతే, యువత ఉద్యోగాల కోసం వలస వెళ్ళాల్సి వస్తే, మహిళలకు భద్రత లేకపోతే,అప్పుడు మత్తు ఇచ్చిన నాయకుడు కనిపించడు.నోటు ఇచ్చిన పార్టీ దరిదాపుల్లో ఉండదు.మిగిలేది మీ బాధ మాత్రమే. మీ కుటుంబం కన్నీళ్లే.విజ్ఞత అంటే చదువు కాదు ఆలోచన విజ్ఞత అంటే డిగ్రీలు కాదు. విజ్ఞత అంటే సరైనదితప్పు గుర్తించే చైతన్యం. ఆ చైతన్యాన్ని మద్యం మత్తుకు అమ్మితే, మనిషి ఓటరు కాదు ఓ సాధనంగా మారిపోతాడు.నేడు విజ్ఞత మరిస్తే, రేపు అదే నాయకులు మిమ్మల్ని మరిచిపోతారు. ఈరోజు ప్రశ్నించకపోతే, రేపు మీసమస్యలకు ఎవరు సమాధానం ఇవ్వరు. ప్రజల మౌనం రాజకీయ దోపిడీకి బలమైన ఆయుధం ప్రజలు మౌనంగా ఉంటే నాయకులు అహంకారంతో రాజ్యమేలుతారు. "ఎవరూ అడగరు, ఎవరూ ప్రశ్నించరు" అనే ధీమాతో ప్రజల్ని మరింత దోచుకుంటారు. మత్తు ఇచ్చి ఓటు దండుకోవడం వాళ్లకు అలవాటుగా మారుతుంది. ప్రజల మౌనం ప్రజాస్వామ్యానికి శత్రువు. ప్రజల ప్రశ్నే ప్రజాస్వామ్యానికి ప్రాణం. అభ్యర్థి చరిత్రే మీ భవిష్యత్తు పటము ఎవడు అభ్యర్థి!ఎక్కడి వాడు!ఇంతకుముందు ఏం చేశాడు!ప్రజల కోసం నిలబడ్డాడా!లేదా ఎన్నికలప్పుడు మాత్రమే కనిపిస్తాడా? ఈ ప్రశ్నలకు సమాధానం వెతకకుండా మత్తులో ఓటు వేస్తే, అది మీ భవిష్యత్తును మీరే తాకట్టు పెట్టినట్లే.మార్పు నాయకులతో కాదు ఓటర్లతో దేశం మారాలంటే పార్టీలు మారడం కాదు.ఓటరు మారాలి. మత్తును తిరస్కరించాలి. డబ్బును తృణీకరించాలి. నిజాయితీని ఎంచుకోవాలి. ఒక్క ఓటు చైతన్యంతో పడితే, వెయ్యి మత్తు సీసాలు పనికిరావు.ఒక్క ఓటు నిజాయితీతో పడితే, లక్షల నోట్లు ఓడిపోతాయి.ఓటర్లరా ఈసారి మోసపోవద్దు.మత్తుకు లొంగవద్దు. మీ ఓటును అమ్ముకోవద్దు.విజ్ఞత మరిస్తే అదే మీ పరిస్థితి.చైతన్యంతో ఓటు వేస్తే అదే మీ భవిష్యత్తు.

# జిల్లా స్థాయి షాట్ పుట్ లో పథకాలు సాధించిన ఎల్లాపూర్ విద్యార్థులు

సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి

**ఖానాపూర్ ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి ) :** సీఎం క్రీడల్లో భాగంగా ఖానాపూర్ మండలం ఎల్లాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థులు జిల్లాస్థాయి షాట్ పుట్ లో కౌశ్య పథకాలను పొందారని ఇందులో ఏ మమత పథకం సాధించి తమ గ్రామానికి వన్నెతెచ్చిందని సర్పంచ్ఏలేటి ప్రశాంత్ రెడ్డి మండల స్థాయి క్రీడల్లో సైతం ఎల్లాపూర్ విద్యార్థులు కోకో కబడ్డీలో రన్నర్ గా రాణించారని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు





# విద్యుత్ సరఫరాలో ఎలాంటి లోపాలున్న ఫిర్యాదులను మీటర్ నెంబర్ అడ్రస్ తోసహా నమోదు చేయాలి

**ఫిబ్రవరి 7, సిర్పూర్(టి) నియోజకవర్గం ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రంలో ని సబ్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రింట్‌అండ్ ఎలక్ట్రానిక్ మీడియాసమావేశంలోతెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సమస్త కన్స్యూమర్ గ్రీవెన్సెస్ రిడ్రేసల్ ఫోరం చైర్ పర్సన్ ఎరుకల నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని టెక్నికల్ మెంబర్ సలంద్ర రామకృష్ణ, ఫైనాన్స్ నెంబర్ సత్యనారాయణ,4వ ఇండిపెం డెంట్ మెంబర్ మద్రిపల్లి రాజా గౌడ్ లతో కలసి చైర్ పర్సన్ సత్యనారాయణ మాట్లాడుతు టీజీఎస్ పిడిసిఎల్ పరిధిలో నిజామాబాద్, ఆదిలాబాద్, కామారెడ్డి, నిర్మల్,మంచిర్యాల్,ఆసిఫాబాద్, రాజన్న సిరిసిల్ల,జగిత్యాల జిల్లాల హెచ్ టి,ఎల్ టి, వినియో గదారుల విద్యుత్ సమస్యలను పరిష్కరించడానిక ఖవిద్యుత్ ఫోరం అందుబాటులో ఉందని విద్యుత్ సమస్యలుఎలాంటి సేవ లోపాలు ఉన్న విద్యుత్ ఫోరంకు ఫిర్యాదు చేయాలని అన్నారు.తమ విద్యుత్ సమస్యల ఫిర్యాదును రాతపూర్వకంగా రాసి సర్వీస్ కనెక్షన్ (మీటర్) నెంబర్ పూర్తి వివరాలు చిరునా మాతో కూడిన ప్రజా ఫిర్యాదును ఉత్తర తెలం గాణ ప్రాంత విద్యుత్ పంపిన సంస్థకు, కన్స్యూమర్ గ్రీవెన్సెస్ రిడ్రేసల్ ఫోరమ్ పవర్ హౌస్ కాంపౌండ్ వర్ని రోడ్ నిజాంబాద్ జిల్లా తెలంగాణ రాష్ట్రం కు పోస్టుల ద్వారా గాని లేదా సిజిఆర్ 2 ఎన్ ఐ జెడ్ ఏ ఎం ఏ బి ఏ డిఏజిమెయిల్.కం కు మెయిల్ ద్వారా గాని లేదా వ్యక్తిగతంగా గాని అదేవిధంగా 8712481312/ 8712481315/ 8712481317/8712485207 వాట్సాప్ నంబర్లపై లేదా టోల్ ఫ్రీనెంబర్ 1912 పై తమ విద్యుత్ సమస్యలపై కార్యాలయానికి లిఖితపూర్వకముగా ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. విద్యుత్ సరఫరాలో వచ్చే అంతరాయ ములు,విద్యుత్ మీటర్ సమస్య లు,విద్యుత్ హెచ్చుతగ్గ సమ స్యలు,మీటర్ ఎక్కువగా తిరుగు సమస్యలు,విద్యుత్ బిల్లుఎక్కువ వచ్చుట,అదేవిధంగా కొత్త సర్వీసు మీటర్లు అదనపు లోడు ఇచ్చుట,విద్యుత్ సమస్యలు నిరాకరణ లేక జాప్యం డిస్ట్రిబ్యూషన్, ట్రాన్స్ఫార్మర్ సమస్యలు ఓవర్లోడ్ కాలి పోవుట ఎల్ టి కేటగిరి మార్చుట ఫేస్ మార్చుట విద్యుత్ సమస్యకు సంబంధించి ఇతర సమస్యలు మీ విద్యుత్ కు సంబంధించిన అన్ని రకాల సమస్యలు ఫిర్యాదు చేయడానికి ఎలాంటి రుసుము చెల్లించిన అవసరం లేదని అన్నారు. అదేవిధంగా ఫిర్యాదు చేయడానికి వకీలు (లాయర్లను) కూడా పెట్టవలసిన అవసరం లేదని అన్నారు.నేరుగా మీ విద్యుత్ సమస్యలు తెలుసుకుని పరిష్కరించడానికి విద్యుత్ ఫోరం సభ్యులు మీ దగ్గరికి వచ్చి విద్యుత్ సమస్యల పరిష్కారానికి కావలసిన వివరాలు సేకరిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సబ్ డివిజన్ విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పట్టణాలు అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

**అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్**



**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 7, (ప్రజా జ్యోతి):** కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సుస్థిర పాలన అందిస్తోం దని బిజెపితోనే పట్టణాలు అ భివృద్ధి చెందుతాయని ఆది లాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ స్పష్టం చేశారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనేక కొత్త కొత్త పథకాలతో పట్టణాలను సుం దరవందరంగా తీర్చిదిద్దుతుం దని ఆయన పేర్కొన్నారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మున్సిపల్ ఎన్నికల ప్ర చారంలో భాగంగా ఆదిలా బా ద్ పట్టణంలో శనివారం వార్డులు 22,24,21, 23,01, 02 వా ర్డు లలో బీజేపీ కౌన్సిలర్ అభ్య ర్థుల తరఫున విస్తృతంగా ప్ర చారం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ము ఖ్యంగా స్థానిక అంశాలను ప్ర స్తావించారు. గాంధీ చౌక్, శివా జీ చౌక్ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమ స్యలను, తోపుడు బండ్ల తొాల గింపుతో శాశ్వతంగా పరిష్క రించామని తెలిపారు. కాంగ్రెస్, ఏఐఎంఐఎం, బిఆర్ఎస్ పార్టీ లు కలిసి ఎమ్ఐఎం పార్టీని చైర్మన్ చేయడానికి కుట్ర చేస్తు న్నాయని, ఎంఐఎం నాయకు డు అసదుద్దీన్ ఒవైసీ స్వయం గా చెప్పారని పేర్కొన్నారు. ప్ర జల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టు కొని పశు వధశాల (స్లాటర్ హౌస్)ను పట్టణానికి 15కి.మీ. దూరానికి తరలించామని, ఇ ప్పుడు కొన్ని పార్టీలు మళ్లీ ప ట్టణంలోకి తీసుకురావాలనే కుట్ర చేస్తున్నాయని విమర్శిం చారు. గత బిఆర్ ఎస్ ప్రభు త్వం, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభు త్వం రైల్వే అండర్ బ్రిడ్జ్, ఓవర్ బ్రిడ్జ్ పనులకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని వి మర్శించారు. తాను కృషి చేసి ఇటీవలే రూ.109 కోట్లు జిల్లా కలెక్టర్ ఖాతాలో జమ చేయిం చానని చెప్పారు. ఆదిలాబాద్ లో కొత్త విమానాశ్రయం వల్ల యువతకు ఉద్యోగ అవకాశా లు పెరిగి, ప్రాంత అభివృద్ధి వే గ వంతమవుతుందని తెలిపా రు. అర్హులైన పేదలందరికీ ప్ర ధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇళ్లు మంజూరు చేయి స్తామని హామీ ఇచ్చారు. విధ వలు, వృద్ధులు తదితరులకు సంబంధించిన పెన్షన్ల పెంపు అంశాన్ని ప్రభుత్వ స్థాయిలో లేవనెత్తానని, వారి సంక్షేమాని కి నిరంతరం కృషి చేస్తున్నాన ని తెలిపారు. ప్రస్తుతం ఆదిలా బాద్‌కు బిజెపి ఎమ్మెల్యే, బిజె పి ఎంపీ ఉన్నారని, ఇప్పుడు మున్సిపల్ చైర్మన్ పదవిని కూ డా గెలుచుకునే చారిత్రాత్మక అవకాశం ఉందని అన్నారు. అందుకే ప్రజలు బీజేపీ కౌన్సి లర్లకు ఓటు వేసి అభివృద్ధికి బాట వేయాలని కోరారు. బీజే పీ నాయకత్వంలోనే ఆదిలా బాద్ పట్టణం అన్ని వార్డులు అభివృద్ధి చెందుతుందని, సిసి రోడ్లు, డ్రైనేజీ తదితర శాశ్వత పరిష్కారాలు లభిస్తాయని తె లిపారు. చివరగా, ఆదిలాబాద్ భవిష్యత్తు, యువత ఉద్యోగా లు, మహిళల భద్రత, పేదల సంక్షేమం కోసం బీజేపీకి సం పూర్ణ మద్దతు ఇవ్వాలని పా యల్ శంకర్ ప్రజలకు పిలుపు నిచ్చారు.

# క్లీన్ & గ్రీన్ అదిలాబాద్ ఇదే కాంగ్రెస్ నినాదం

ఏ ఐ సి సి సెక్రటరీ సచిన్ సా వంత్

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 7, (ప్రజా జ్యోతి):** క్లీన్ అండ్ గ్రీన్ ఇదే కాంగ్రెస్ ని నాదం అని ఏఐసీసీ సెక్రటరీ సచిన్ సావంత్ స్పష్టం చేశారు. ఆదిలాబాద్ జిల్లా మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఆదిలా బాద్ మున్సిపల్ వార్డులలో ప్ర చార కార్యక్రమంలో పాల్గొన్న సచిన్ సావంత్ తదనంతరం డిసిసి అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ ఆధ్వర్యంలో ఆదిలా బాద్ పట్టణంలోని పంచవటి బాంకెట్ హాల్లో నిర్వహించిన ప్రె స్ మీట్ లో ఆయన మాట్లాడు తూ ఆదిలాబాద్ పట్టణ అభి వృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్య మని, రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమా లు, సంక్షేమ పథకాలు చూసి కాంగ్రెస్ పార్టీకి ఓటెయ్యాలని తెలిపారు, గత పది సంవత్స రాలు తెలంగాణ రాష్ట్రాన్ని ప రిపాలించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి బంగారు తెలంగాణ పేరుతో వాళ్ళ కుటుంబం మాత్రమే అభివృద్ధి చెందిందని తెలిపా రు. బిజెపి లాంటి మతతత్వ పార్టీకి ఓటు వేయొద్దని గత 12 సంవత్సరాల నుండి బిజెపి ప్రజలను కులం పేరుతో మతం పేరుతో విడగొట్టడం తప్ప చేసి న అభివృద్ధి కార్యక్రమాలు ఏవి లేవని తెలిపారు, బిజెపి కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల విదేశీ వ్యవసాయ ఉత్పత్తుల దిగు మతుల వల్ల రాష్ట్రంలోని సో యా, పత్తి రైతులు తీవ్రంగా న ష్టపోనున్నారని తెలిపారు, కేం ద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని సిసిఐ, ఎయిర్పోర్ట్ పనులు ఇ ప్పటివరకు ప్రారంభానికి నోచు కోలేదని అన్నారు, ఆదిలాబాద్ అభివృద్ధి పై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి కేటాయించారని ఆయన తెలిపారు, ఆదిలాబా ద్ పట్టణ వార్డుల్లో నాళాలు, రోడ్లు, అభివృద్ధి కోసం, దోమల విముక్త అదిలాబాద్ కోసం కాం గ్రెస్ పార్టీకి ఓటు వేయాలని, ప్ర జలకు విన్నవించారు. ఈ కా ర్యక్రమంలో ఆయనతో పాటు ఆదిలాబాద్ నియోజకవర్గ ఇ న్చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి, ఆది లాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మ న్ మల్లెపూల నరసయ్య మాజీ డిసిసి అధ్యక్షులు సాజీద్ ఖా న్, మాజీ టీపీసీసీ జనరల్ సెక్రె టరీ గంద్రత్ సుజాత, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్, ఏలేటి అశ్విన్ రెడ్డి, జిల్లా యు వజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పరమేశ్వర్, లోక ప్రవీణ్ రెడ్డి, కాంగ్రెస్ నాయ కులు, కార్యకర్త లు పాల్గొన్నారు.



## మస్కాపూర్ హైస్కూల్లో 9న జిల్లాస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పవర్ లిఫ్టింగ్ ఎంపిక పోటీలు.

**ఖానాపూర్ ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి ):** సీఎం కప్ క్రీడా పోటీలలో భాగంగా వెయిట్ లిఫ్టింగ్ పవర్ లిఫ్టింగ్ క్రీడా పోటీలు ఈనెల 9న ఖానాపూర్ మండలం మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు షేక్ ఇమ్రాన్ వ్యాయామ ఉపాధ్యాయులు తెలిపారు,, ఇందులో 20 సంవత్సరాలలోపు ఉన్న క్రీడాకారులు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకుని ఆధార్ కార్డుతో 9వ తేదీన ఉదయం 10 గంటలకు ఉన్నత పాఠశాల మస్కాపూర్లో రిపోర్ట్ చేయాలని తెలిపారు




## మార్గమధ్యలో పాస్పోర్ట్ కో ల్పోయిన యువకుడు

**కడెం, ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి):** మండలం లోని లింగాపూర్ గ్రా మానికి చెందిన సాధుల నాగరాజు తన పాస్పోర్ట్ ను బస్ లో ప్ర యాణిస్తుండగా కోల్పోయాడు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం గత జనవరి 31న సాధుల నాగరాజు తన పని నిమి త్తం ఇంటి నుండి బయలుదేరి వెళ్ళి బాధానకుర్తి నుండి ఖానాపూర్ కు బస్ లో వెళుతున్న సమ యంలో మార్గమధ్యలో తన నా 7656679 నెంబర్ గల ఒరి జినల్ పాస్పోర్ట్ కోల్పోవడం జరిగిందని తెలిపాడు. పాస్పో ర్ట్ కోల్పోయిన అనంతరం ఆ నాటి నుండి నేటి వరకు ఎంత వెతికిన దొరకలేదని అన్నాడు. సోషల్ మీడియా తదితర వా టిలో ప్రసారం చేసిన కూడా కో ల్పోయిన పాస్పోర్ట్ దొరకడం లేదని ఎవరికైనా దొరికినట్లైతే తనకు అందజేయాలని, వారికి తగిన పారితోషికం కూడా ఇ స్తానని ప్రాదేయపడ్డాడు. పా స్పోర్ట్ అధికారులు స్పందించి మళ్లి తనకు కొత్త పాస్పోర్ట్ ఇ ప్పించాలని సాధుల నాగరాజు అ ధికారులను కోరాడు.ద

## వైభవంగా ప్రారంభం అయిన ముత్యాల శ్రీశ్రీశ్రీపోచమ్మ తల్లి ఉత్సవాలు



**ఖానాపూర్, ఫిబ్రవరి 7 ( ప్రజాజ్యోతి ) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని శాంతినగర్ లో వెలిసిన శ్రీశ్రీశ్రీ ముత్యాల పోచమ్మ తల్లి 20 వ వార్షిక బ్రాహ్మోత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభం అయ్యాయి. ఉత్తర వాహినిగా ప్రవహించే పవిత్ర గోదావరి నది జలాలతో అమ్మవారికి అభిషేకం చేశారు. ఉదయం మహాగణపతి పూజ పుణ్యవచనం, భక్తులు గోదావరి నుండి తెచ్చిన జలాలతో భక్తులచే స్వయంగా అభిషేకం, సూర్యపూజ, అఖండ దీపస్థాపన, అంకురార్పణ, క్షేత్ర పాలక సర్వతోభద్ర మంటప పూజ, అగ్ని ప్రతిష్ట, స్థాపిత దేవతార్చన, కకాలాశక్తి, జీవ శక్తి, మంత్ర మాల పారాయణం పూజలు చండీ ఉపాసకులు బ్రాహ్మశ్రీ పాలెం మనోహర్ శర్మ, ఆలయ అర్చకులు నిమ్మగడ్డ శరత్ చంద్ర శర్మ వేద మంత్రోచ్చరనల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం నుండి గోదావరి వార డప్పు వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా వెళ్లారు. పోతురాజులు చేసిన నృత్యలు అలరించాయి. ఈ కార్యక్రమంలో జరిగిన గణపతి హోమానికి ఆలయ పునర్ నిర్మాణ ధర్మకర్త కల్వకుంట్ల రత్నకుమారి నారాయణ ఆలయ అధ్యక్షులు చింతపండు రవి తదితర దంపతులు హోమం లో పాల్గొన్నాను

**సర్వాంగ సుందరంగా అలంకరించిన ఆలయం**

7 నుండి 9 తేది వరకు ఆలయం 20 వార్షికోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ పేర్కొన్నారు. ఉత్సవల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలకరించారు. దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల కోసం తగిన ఏర్పాట్లు చేశారు.

# ఆనందోత్సాహాల మధ్య ఇంది రమ్మ ఇళ్లు ప్రారంభోత్సవం

**సిరికొండ, ఫిబ్రవరి 7, (ప్రజా జ్యోతి):** సిరికొండ మండల గ్రామ పం చాయతీ పరిధిలో గల జాకీర్ గూడ గ్రామంలో ఓ గిరిజనుడికి మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం పూర్తి కావడం తో శనివారం అంగ రంగ వైభవం గా, ఆనందోత్సాహాల మధ్య ప్రారంభోత్సవం జరిపారు. జాకి ర్ గూడ గ్రా మానికి చెంది న ఆదివాసి గిరిజనుడు మోతి రాం సుష్మ తనకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం పూ ర్తి చేశాడు. అయితే పలువురు ప్రతినిదులు, నాయకులు, అధి కారులు కలిసి ఆ ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశం అంగరంగ వైభవంగా జరిపారు. ఇందులో సిరికొండ స్థానిక సర్పంచ్ బొడ్డు దత్తాత్రి ఆధ్వర్యంలో రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం చేసి పూ జలు చేపించి దంపతులకు బట్టలు పెట్టి గృహప్రవేశ కార్య క్రమం నిర్వహించారు. ఇందు లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వ ర్యంలో నిరుపేదలకు, ఇళ్లు లే ని వారికి స్థలము ఉన్నా స్థలం లోని ఇల్లు నిర్మించుకోవాలని వారికి ఆర్థిక సహాయం 5 లక్ష ల రూపాయలు ప్రభుత్వం ఇ స్తుందని తెలిపారు. ఇళ్లు స్థా యిని బట్టి ఇవ్వడం జరుగు తుందని సిరికొండ గ్రామంలో 38 ఇండ్లకు తొందరలోనే గృ హప్రవేశం కూడా చేసేలా ప్రతి లబ్ధిదారిని ప్రోత్సహించడం జ రుగుతుందని



ఇదేవిధంగా గ్రా మంలో నిర్మిస్తున్న లబ్ధిదారుల ను తొందరలోనే గృహప్రవేశం చేసేలా కృషి చేయడం జరుగు తుందని తెలిపారు. రాబోయే కాలంలో మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు తీసుక వచ్చి నిరుపేదల కు అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తానని తెలియ జేసి కాంగ్రెస్ ప్రభుత్వం కి రుణ పడి ఉండాల్సిన అవసరం ఉం దని తెలిపారు. ఈ కార్యక్రమం లో రిమ్మ సర్పంచ్ బండు పటే ల్, ఉప సర్పంచ్ తోకల రాజు, సిరికొండ మండల కాంగ్రెస్ అ ధ్యక్షులు షేక్ ఇమామ్, మాజీ అధ్యక్షులు కంచం లక్ష్మణ్, వా ర్డ్ మెంబర్లు సందీప్, రామారా వు, బియ్యాల రాజేష్, ముక్రం షేక్ రషీద్, రాజు, గజానంద్, ముత్యపు రాజేష్, షేక్ బషీర్, రాములు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీఎం కప్‌లో నాగభూషణ పాఠశాల విద్యార్థుల సత్తా రాష్ట్ర స్థాయికి ఎంపిక

**బాసర, ఫిబ్రవరి7 (ప్రజా జ్యోతి):** బాసర మండల కేంద్రంలోని నాగభూషణ విద్యాలయ విద్యార్థులు జిల్లా స్థాయిలో మెరిసి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ బాబురావు హర్షం వ్యక్తం చేశారు. నాగభూషణ పాఠశాల విద్యార్థులు క్రీడలతో పాటు విద్యా రంగంలోనూ విశేష ప్రతిభను కనబరిచారు. సీఎం కప్ జిల్లా స్థాయి పోటీల్లో 600 మీటర్ల పరుగు పందెంలో బిద్రెల్లికి చెందిన డి. రాజ్ రెండో స్థానం, 200 మీటర్ల పరుగు పందెంలో బాసరకు చెందిన దివ్య మొదటి స్థానం, చెస్ విభాగంలో యంచకు చెందిన సూర్య తేజ రెండో స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బాబురావు మాట్లాడుతూ.. క్రమశిక్షణ, కఠిన శిక్షణ మరియు వ్యాయమ,యోగ ఉపాధ్యాయుల అంకితభావమే ఈ విజయాలకు కారణమని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో కూడా విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరచి పాఠశాల పేరు



రాష్ట్రవ్యాప్తంగా మార్మోగిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ వేణు గుప్తా, వ్యాయామ ఉపాధ్యాయుడు నవీన్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొని విజేతలను అభినందించారు.

## ముఖ్యమంత్రి ని కలిసిన ఎలేటి అశ్విన్ రెడ్డి

**నేరడిగొండ ఫిబ్రవరి 07 ( ప్రజాజ్యోతి ):** నేరడిగొండ మండలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏలేటి అశ్విన్ రెడ్డి,ఈరోజు పరిగి నియోజకవర్గంలో మున్సిపాల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద ఖపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు.



## 9 నుంచి అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు దరఖాస్తుల స్వీకరణ

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 7, (ప్రజా జ్యోతి):** జిల్లాస్థాయి అక్రిడిటేషన్ కార్డు ల జారీ కొరకు ఈ నెల 9 నుం చి దరఖాస్తులు స్వీకరిస్తున్న ట్లు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం ఒక ప్రకటనలో తెలి పారు. సమాచార, పౌర సం బంధాల శాఖ ఆధ్వర్యంలో అక్రిడిటేషన్ మాడ్యూల్‌తో కూడిన వెబ్‌సైట్‌ను ప్రారంభిం చినట్లు ఆయన తెలిపారు. 202628 సంవత్సరాలకు గాను అక్రిడిటేషన్ కార్డుల జా రీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించ బడుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల గడు వు ఈ నెల 28వ తేదీతో ముగి యనుందని, అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు నూతన అక్రిడి టేషన్ కార్డులు జారీ చేయబడ తాయని పేర్కొన్నారు. మీడి యా యాజమాన్యాలు తమ ప్రతినిధుల పేర్లను జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాల యానికి పంపించాలని సూచిం చారు. ఆ జాబితాలో ఉన్న n uó„«sÁTœ\Thttps://ipr.telang ana.gov.in వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 9వ తేదీ నుండి ఆన్ లైన్ దరఖాస్తులు సమర్పించా లని తెలిపారు.



## ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల సామాగ్రి పరిశీలించిన డిపిఓ శ్రీనివాస్

**ఖానాపూర్ ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి ) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణ మున్సిపాలిటీకి ఈనెల 11న ఎన్నికలు జరగనున్నందున జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ శనివారం పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన సామగ్రితో పాటు బ్యాలెట్ బాక్సులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ అధికారి కమిషనర్ సుందర్ సింగ్ ఎంపీవో రత్నాకర్ రావుఎన్నికల రిటర్నింగ్ అధికారులతో పాటు మండల ప్రజా పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యం

**ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్**



**లోకేశ్వరం ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి) :** నియోజకవర్గఅభివృద్ధి తమ ముందున్న లక్షమని ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు శనివారం రోజు మండలములోని అబ్దుల్లాపూర్, వాట్టొలి గ్రామాలలో మహిళా శక్తి భవనాలకు భూమి పూజ చేశారు ఈ సందర్భముగా అయన మాట్లాడుతూ నేను గెలిచి రెండు సంవత్సరాల కాలములో ఎన్నో అభివృద్ధి పనులు చేశానని రానున్న మూడు సంవత్సరాల లో నియోజకవర్గ అభివృద్ధి చేస్తానని అయన అన్నారు మహిళలు అన్ని రంగాలలో ముందుండి పని చేస్తున్నారని వారిని కొనియాడారు వరి కొనుగోలు సెంటర్ లు సక్రమంగా నిర్వర్తించడంలో సఫలికృతమయ్యారని సంతోషం వ్యక్తం చేశారు జిల్లాలోని ముందు వరుసలో ఉండాలని ఆయన వారిని సూచించారు ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్ సర్పంచ్ దడిగ జయలలిత భోజన్న వాటోలు సర్పంచ్ సాయన్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు బిజెపి మండల అధ్యక్షుడు సాయన్న కనకాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ రాజారెడ్డి గ్రామాల సర్పంచులు మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ప్రథం ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు - ఉపాధి శిక్షణ

**నేరడిగొండ ఫిబ్రవరి 07( ప్రజాజ్యోతి):** అదిలాబాద్ జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల మెరుగుకై ప్రథమ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈరోజు నేరడిగొండ మండలంలోని కుమారి గ్రామంలో ప్రథమ ఎడ్యుకేషన్ వారు యువతతో మీటింగ్ ఏర్పాటు చేసి కార్ మెకానిక్ హోటల్ మేనేజ్మెంట్ మరియు డాటా ఎంట్రీ ఆపరేటింగ్ కోర్సులలో 45 రోజుల ఉచిత శిక్షణతో పాటు ఉచిత భోజన వసతి మరియు హాస్టల్ వసతి కూడా కల్పించబడును. శిక్షణ తర్వాత 100% శిక్షణ పూర్తి చేసుకున్న నిరుద్యోగులకు ఎన్ ఎస్ డి సి నుండి సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుందని మెంటర్ రమణ తెలియజేశారు. ఇట్టి అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకై 9959346423 అనే నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు.

# అదిలాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తాం



## అదిలాబాద్ గడ్డపై బీజేపీ జెండా

### ఎమ్మెల్సీ మల్క కొమురయ్య

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 7, (ప్రజా జ్యోతి) :** పట్టణాలలో అభివృద్ధి చేసేది కేవలం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మాత్రమేనని ఆది లాబాద్ ను త్వరలో అన్ని రం గాల్లో అభివృద్ధి చేసి చూపిస్తా మని బిజెపి ఉపాద్యాయ ఎ మ్మెల్సీ మల్క కొమురయ్య అన్నారు. ఆదిలాబాద్ ము న్సి పల్ ఎన్నికల ప్రచారంలో భా గంగా శనివారం ఆదిలాబాద్ ఎమ్మెల్యే , ఉపాధ్యాయ ఎమ్మె ల్సీ మల్క కొమురయ్య లు కలి సి ఆదిలాబాద్ పట్టణంలోని వార్డు నం. 45, 46 ,47, 48 లలో జరిగిన ప్రచారం లో పా ల్గొని ఈ సందర్భంగా నిర్వహిం చిన ప్రచార సభకు ప్రజల నుం చి అన్ని వార్డులలో అపూర్వ స్పందన లభించిందని తెలిపా రు. ఆదిలాబాద్ పట్టణం త్వర లోనే అభివృద్ధి దిశగా మారు తుందని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేం దుకు ప్రభుత్వం కట్టుబడి ఉం దని చెప్పారు. ఆదిలాబాద్‌లో ప్రతిపాదిత విమానాశ్రయం ఏ ర్పాటుతో స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశా లు కలుగుతాయని, పట్టణ అ భివృద్ధికి ఇది మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. అ దేవిధంగా, రైల్వే ఓవర్ బ్రిడ్జ్ (ఆర్ ఓ ఆర్), రైల్వే అండర్ బ్రి డ్జ్ (ఆర్ యు ఆర్ ) నిర్మాణాల తో ట్రాఫిక్ సమస్యలు పరిష్కా రమవుతాయని, ప్రజలకు సౌక ర్యవంతమైన రవాణా సదుపా యాలు అందుబాటులోకి వస్తా యని తెలిపారు. ఏఐఎంఐఎం నాయకుడు అసదుద్దీన్ ఓవైసీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మ ద్దతుతో రాజకీయాలు చేస్తు న్నారని, మళ్లీ 'తోపుడు బం డ్లు' సమస్యను చౌక్ లోకి తీ సుకురావాలని ప్రయత్నిస్తు న్నారని విమర్శించారు. ఆది లాబాద్ విమానాశ్రయం ఏర్పా టుతో స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు క లుగుతాయని తెలిపారు. ఏఐ ఎంఐఎం ను అధికారంలోకి తీ సుకురావడానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కలిసికట్టుగా పనిచేస్తున్నాయని ఆ రోపించా రు. డబ్బు రాజకీయాలకు మో సపోవద్దని ప్రజలను కోరారు. ఓట్లను చీల్చవద్దని, బీ ఆర్ ఎ స్, కాంగ్రెస్ పార్టీలకు ఓటు వే యవద్దని స్పష్టం చేశారు. అవి నీతి రహిత నాయకులని, ప్ర జలు ఆశీర్వదించాలని కోరా రు.

# ఇక నుంచి మండల స్థాయిలో నే ప్రజా సమస్యల పరిష్కారం

## ప్రతి సోమవారం 'మండల ప్రజావాణి'

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 7, (ప్రజా జ్యోతి) :** జిల్లా ప్రజలకు మరిన్ని సౌకర్యా లు కల్పించేందుకు రాష్ట్ర ప్రభు త్వం మండల స్థాయిలోనే మం డల ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం ఒక ప్రకట నలో తెలిపారు. ఇక నుండి ప్ర తి సోమవారం మండల ప్రజా వాణి కార్యక్రమం సంబంధిత ఎం.పి.డి.ఓ కార్యాలయాల్లో నిర్వహించబడుతుందని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు తమ ఫిర్యాదుల కోసం జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన అవ సరం లేకుండా, తమ మండల కేంద్రంలోని ఎం.పి.డి.ఓ కార్యా లయంలో ఏర్పాటు చేసిన స మాచార సహాయక కేంద్రం (ఐ ఎఫ్సి) లోనే ఫిర్యాదులను సు లభంగా డిజిటల్ విధానంలో నమోదు చేసుకోవచ్చని తెలి పారు. ఫిర్యాదు నమోదు అ నంతరం రసీదు పొందడంతో పాటు సంబంధిత అధికారిని వ్యక్తిగతంగా కలిసి తమ సమ స్యను వివరించే అవకాశం ఉం టుందని చెప్పారు. నమోదైన ప్రతి ఫిర్యాదుపై సంబంధిత అ ధికారి 30 రోజుల్లోగా చర్య తీ సుకున్న నివేదిక (ఏటిఆర్ ) స మర్పించాల్సి ఉంటుందని కలె క్టర్ తెలిపారు. మండల కార్యా లయానికి వెళ్లలేని వారు ఇంటి నుండే ఆన్‌లైన్ ద్వారా తమ ఫి ర్యాదులను నమోదు చేసుకునే సదుపాయం కూడా కల్పించబ డిందన్నారు. ఇందుకోసం https://prajavani.cgg.gov.in/ వెబ్‌సైట్‌లో ాాసఅశ్రీఖుఎఖుస ్రాఅశ్రీశీ లింక్ ద్వారా ఫిర్యాదులు నమోదు చేయవచ్చని, అదే లింక్ ద్వారా ఫిర్యాదు స్థితి, అ ధికారుల జవాబులను కూడా పరిశీలించవచ్చని పేర్కొన్నా రు. ఈ ఫిర్యాదు కేంద్రంలో పెన్ష న్లు, ఉపాధి హామీ, రేషన్ కార్డు లు, రైతు బీమా, భూ సమస్య లు, తాగునీటి సమస్యలు తది తర ప్రజా సమస్యలకు సంబం ధించిన ఫిర్యాదులు స్వీకరించ బడతాయని తెలిపారు.కావున జిల్లా ప్రజలంతా ఈ అవకాశా న్ని సద్వినియోగం చేసుకుని త మ సమస్యలను మండల స్థా యిలోనే పరిష్కరించుకోవాల ని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# మున్సిపల్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థుల విచిత్ర ప్రచారం

## పార్టీ అభ్యర్థుల అయోమయం




**ఖానాపూర్ ఫిబ్రవరి 7( ప్రజా జ్యోతి :** ఖానాపూర్ మున్సిపాలిటీలో జరగనున్న ఎన్నికల్లో స్వతంత్ర (ఇండిపెండెంట్) అభ్యర్థులు వినూత్న విచిత్ర ప్రచారాలతో ఆయా పార్టీల అభ్యర్థుల్ని అయోమయంలో పడవేసింది ఫిబ్రవరి 11న జరగనున్న ఖానాపూర్ పట్టణ 12 వాటిల్లో కౌన్సిలర్ల పోటీల్లో మున్సిపాలిటీలకు 3, 4, 7,8, 9,10,11 లలో ఒక్కోచోట ఒక్కరు తోపాటు ముగ్గురు పైగా స్వతంత్ర అభ్యర్థులు పోటీలో ఉన్నారు అయితే అమలు కానీ హామీలు ఇస్తూ ఓటర్లను ఆశ్చర్యపరుస్తూ అభ్యర్థులని మాత్రం బెంబేలెత్తింప చేస్తున్నారు7వ వార్డ్ బి ఎస్ పి అభ్యర్థి పరిమి లతా సురేష్ ఏకంగా ఆడపిల్లపుడితే 5016 పెళ్లయితే 5వేలు మరణిస్తే చివరి మజిలీకి 6వేలు యువతకు హెల్మెట్ టెన్త్ క్లాస్ విద్యార్థులకు 2016 నాలుగు లక్షలతో వాటర్ ప్లాంట్ రెండు రూపాయలకే మంచినీటి సదుపాయం కోతుల, కుక్కల నివారణ అని మేనిఫెస్టో ల ప్రచురించే ప్రచారం చేయడం తో సదర్ అభ్యర్థులు ఏం చేయాలో తోచక ఆందోళన పడుతున్నారు అలాగే కొందరు కొన్ని వార్డుల్లో గల స్వతంత్ర అభ్యర్థులు ఒక్కో ఓటుకు 2వెల నుంచి 5వెల చొప్పున ఆ్రడీ పంచేసి కొనుక్కున్నామనె పుకార్లతో అక్కడక్క వార్డుల్లో ఓటర్లు నజరానా 2వెల నుంచి 5వేలు నడుస్తుంది మీరు ఎంత ఇస్తారు అన్న ప్రశ్నలతో పోటీలో ఉన్నఇతర అభ్యర్థులు సతమతమవుతూన్నారని తెల్సింది ఆయా ప్రాంతాల్లో స్వతంత్ర అభ్యర్థులుగా రెబల్ అభ్యర్థుల పోటీ చేసిన వ్యక్తుల వల్ల ఒక్కోచోట ఒక్క విధంగా బిజెపి టిఆర్ఎస్ కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటమి పాలు చేసే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు ఏది ఏమైనా మున్సిపల్ ఎన్నికల పోరు రసవత్తరంగా మారుతుండటంతో అభ్యర్థులు దిక్కు తోచని పరిస్థితిలో ఉన్నట్లు తెలుస్తోంది

# గోదావరి పుష్కర ఘాట్లను పరిశీ లించిన అధికారులులు



**కడెం, ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి):** వచ్చే సంవత్సరం 2027 లో జరుగనున్న గోదావరి పుష్క రాలను పురస్కరించుకొని కడెం మండలం లింగాపూర్, బెల్లల్ గోదావరి వద్ద ఉన్న పుష్కర ఘాట్ లఏర్పాట్లను శనివారం అధికారులు సంద ర్శించి పరిశీలించారు. పుష్కరాల సందర్భంగా గోదావరి వద్దకు అధిక సంఖ్యలో భక్తులు స్నానానికి వచ్చి, గోదావరి పక్కనగల హనుమాన్ ఆలయం వద్ద భక్తులు పూజలు చేస్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను చేస్తు న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గోదావరి పుష్క రాల సమయంలో పుష్కర స్నానం ఆచరించే భక్తులు, దే వాలయాలను దర్శించుకునేలా ప్రణాళిక తయారు చేస్తున్నారు. గత పుష్కరాల సమయం లో ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, కట్టుదిట్ట మైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఇందులో ఎమ్మార్వో ప్రభాకర్ , ఎంపీడీఓ సునీత, అధికారు లు ఆయాగ్రామల సర్పంచ్ లు, నాయకులు ఉన్నారు.

# ఆదిలాబాద్‌లో ఘనంగా 'ప్రేరణ' ఉత్సవం

విద్యార్థుల్లో జాతీయ సమగ్రత పెంపొందించడమే లక్ష్యం

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 7, (ప్రజా జ్యోతి):** విద్యార్థుల్లో జాతీయ సమగ్రతను పెంపొందించడమే లక్ష్యంగా 'ప్రేరణ' ఉత్సవం నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. శనివారం స్థానిక కేంద్రీయ విద్యాలయం ఆవరణలో నిర్వహించిన జిల్లా స్థాయి 'ప్రేరణ ఉత్సవ్' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసి, వారిని ఉన్నత లక్ష్యాల దిశగా ప్రోత్సహించేందుకు 'ప్రేరణ' ఉత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇటీవల బోథ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో బాలికలకోసం మూడు రోజుల పాటు జిల్లా స్థాయి క్రీడా, సాంస్కృతిక పోటీలను 'ప్రేరణ' పేరుతో విజయవంతంగా నిర్వహించినట్లు గుర్తుచేశారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 40 పాఠశాలల నుంచి ఎంపికైన విద్యార్థులు ఈ ఉత్సవంలో పాల్గొనాలని తెలిపారు. వ్యాసరచన, వక్తృత్వం, పాటలు, నాటికలు, డ్రాయింగ్, పెయింటింగ్ వంటి విభాగాల్లో పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. ముఖ్యంగా భారతదేశ దార్శనికత వికసిత్ భారత్ 2047, నేను ప్రేరణకు ఎందుకు ఎంపిక కావాలి?' అనే అంశాల పై విద్యార్థులు తమ ప్రతిభను



చాటారని వివరించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఒక బాలుడు, ఒక బాలికను ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేసి గుజరాత్‌లోని వాద్ నగర్ పంపనున్నట్లు తెలిపారు. అక్కడ గుజరాత్ సంస్కృతిని తెలుసుకోవడంతో పాటు తెలంగాణ, ఆదిలాబాద్ గొప్పతనాన్ని ఇతర రాష్ట్రాల విద్యార్థులతో పంచుకునే అవకాశం లభిస్తుందని చెప్పారు. ప్రధాన మంత్రితో లేఖల ద్వారా సంభాషించే అరుదైన అవకాశం కూడా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ అశోక్, జిల్లా సైన్స్ అధికారి భాస్కర్, క్వాలిటీ కోఆర్డినేటర్ అజయ్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిజన రైతులకు మల్బరీ సాగుపై అవగాహన కల్పించాలి

**ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి యువరాజు మర్మాట్**



**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 7, (ప్రజా జ్యోతి):** గిరిజన రైతులకు మల్బరీ పంట సాగుపై, అలాగే పట్టుపురుగుల పెంపకంపై అవగాహన కల్పించి, గిరిజన రైతులకు మంచి ఆదాయం వచ్చేలాగా కృషి చేయడానికి ప్రయత్నం చేయాలని ఐటిడిఏ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ స్పష్టం చేశారు. శనివారం ఉట్నూరులోని ప్రాజెక్ట్ అధికారి కార్యాలయంలో వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మల్బరీ తోటల సాగుకు రైతులను ఎంపిక చేయాలని, వారికి కావలసిన రాయితీ వివరాలను, రైతులకు తెలియజేసేలా కార్యక్రమాల నిర్వహించాలని జిల్లా ఉద్యాన అధికారులను ఆదేశించారు. ఉట్నూరులోని పట్టు పరిశ్రమ కేంద్రాన్ని బలోపేతం చేయడంతో పాటు రైతులకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని అవసరమైతే ఇతర జిల్లాలకు రైతులను సందర్శనకు తీసుకొని వెళ్లాలని ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారులు నర్సయ్య, ఉద్యానధికారి సందీప్ కుమార్, శ్రీ సత్యనారాయణ (సిపిఎఫ్), విజయ్ (ఏకలవ్య), (ప్రవీణ్) స్వామి వివేకానంద మరియు (సాయి) బెయిఫ్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు





# ఫిబ్రవరి 11న పోలింగ్ కు స్థానిక సెలవు

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 7, (ప్రజా జ్యోతి):** మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఫిబ్రవరి 11 (బుధవారం)న స్థానిక సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికలు జరిగే పురపాలక సంఘాల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, ఇతర ప్రభుత్వ సంస్థలు ఆ రోజున మూసివేయబడతాయని పేర్కొన్నారు. ఉద్యోగులు, కార్మికులు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా దుకాణాలు, కర్మాగారాలు, పారిశ్రామిక సంస్థలకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని ఆదేశించారు. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు భారతీయ ఎన్నికల ఆంక్షలు అమల్లో ఉంటాయని కలెక్టర్ వెల్లడించారు. పోలింగ్‌కు 48 గంటల ముందు నుంచి అంటే ఫిబ్రవరి 9 సాయంత్రం 5 గంటల నుంచి బహిరంగ సభలు, ఊరేగింపులు నిషేధమని, ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే విధంగా సినిమాలు, టీవీ లేదా ఇతర మాధ్యమాల ద్వారా ప్రచారం చేయరాదన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలతో పాటు రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష లేదా జరిమానా విధించే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు.

# ప్రతి శనివారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సివిల్ కేసులు

**ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి, సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్**

**ఉట్నూర్ ఫిబ్రవరి 7, (ప్రజా జ్యోతి):** ప్రతి శనివారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సివిల్ తగాదా కేసులు ప్రారంభించడం జరుగుతుందని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి, సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్ తెలిపారు శనివారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సివిల్ తగదాలకు సంబంధించిన కేసులు పర్యవేక్షిస్తూ గత 20 నెలలుగా పి.ఓ. కోర్టులో సివిల్ వ్యాదాలు నిలిచిపోయినందున తిరిగి సబ్ కలెక్టర్ కార్యాలయంలో పున ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఉట్నూర్ డివిజన్ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

